TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

## విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.

1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును

సంప్రదించాల్సిన నంబర్లు
9441558369, 9182328292, 9912758107

సంపుటి: 15 సంచిక:109 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ శనివారం 07-06-2025 పేజీలు :8 వెల,రూ : 2.00




హైదరాబాద్(తెలంగాణ వాణి) కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ కొనసాగుతోంది. ఈ బ్యారేజీల నిర్మాణ సమయంలో అప్పటి భారాస ప్రభుత్వంలో ఈటల ఆర్థిక మంత్రిగా పనిచేశారు. బ్యారేజీల నిర్మాణాలకు నిధుల విడుదల, మంత్రి మండలి తీర్మానాలపై కమిషన్ ఆయన్ను ప్రశ్నించింది. ఇప్పటివరకు జరిగిన విచారణలో ప్రస్తుత, మాజీ ఈఎన్సీలు, సీఈలు, ఐఏఎస్ అధికారులు ఆర్థిక సంబంధమైన పలు అంశాలపై వాంగ్మూలాలు ఇచ్చారు.

## మళ్లీ పాత పాట

న్యూఢిల్లీ, (తెలంగాణ వాణి) తాజా సభలో ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఒకవైపు రాజకీయంగా ముఖ్యమైన డిమాండ్‌ను గుర్తుచేస్తూ, మరోవైపు వ్యంగ్యానికి కూడా ఆస్కారం ప్రధాని నరేంద్ర మోదీ సభలో కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీశాయి. చినాబ్ వంతెన ప్రారంభోత్సవం

2లో






హైదరాబాద్, (తెలంగాణ వాణి) మిఠాయి ఇస్తూనే తిట్టించుకోవటమేంటి రేవంత్? ప్రభుత్వం ఏదైనా.. ముఖ్యమంత్రిగా ఎవరున్నా.. కొన్ని విషయాల్లో ఒకే విధానాన్ని ఫాలో కావాల్సిందే తప్పించి.. తాము అనుకున్నది చేయలేని పరిస్థితి. మిగిలిన ముఖ్య మంత్రుల కంటే భిన్నంగా వ్యవహరించాలని డిసైడ్ అయినా.. ఎదురుదెబ్బలు ఖాయం. ప్రభుత్వం ఏదైనా.. ముఖ్యమంత్రిగా ఎవరున్నా.. కొన్ని విషయాల్లో ఒకే విధానాన్ని ఫాలో కావాల్సిందే తప్పించి.. తాము అనుకున్నది చేయలేని పరిస్థితి. మిగిలిన ముఖ్యమంత్రుల కంటే భిన్నంగా వ్యవహరించాలని డిసైడ్ అయినా.. ఎదురుదెబ్బలు ఖాయం. ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రులు అనవసరమైన డ్యామేజ్ కు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా మసులుకుంటారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల అంశంగా చెప్పాలి. ఈ విషయాన్ని కాస్తంత ఆలస్యంగా గ్రహించినట్లుంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేసీఆర్ పదేళ్ల ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా అప్పులు చేయటం.. డాబు ఖర్చులు చేసి.. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరే నాటికి.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. రాష్ట్ర దారుణ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నించిన రేవంత్.. ఆ క్రమంలో తొందరపాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి అప్పులు పుట్టటం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలనతో తెలంగాణ ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని హైలెట్ చేయటం ఆయన ఉద్దేశమైతే.. ఆయన చేసిన వ్యాఖ్యలు తెలంగాణ పరువు తీసేలా మాట్లాడుతున్నారన్న భావన కలిగేలా చేశాయి. తెలంగాణ ఇమేజ్ డ్యామేజ్ చేస్తున్నారన్నట్లుగా కొన్ని వర్గాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన పరిస్థితి.

2లో

### మావోయిస్టు
## మరో అగ్రనేత హతం



రాయ్‌పూర్, (తెలంగాణ వాణి) ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా రెండో రోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ. 25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం.











## రాజ్యసభకు కమల్‌హాసన్ నామినేషన్



చెన్నై:(తెలంగాణ వాణి) ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం అధినేత కమల్ హాసన్ రాజ్యసభకు శుక్రవారంనాడు నామినేషన్ వేశారు. తమిళనాడు సెక్రటేరియట్‌లో ఆయన తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ హాజరయ్యారు. భాగస్వామ్య పార్టీల నేతలు వీసీకే చీఫ్ తిరుమావలన్, ఎండీఎంకే చీఫ్ వైకో, తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు సెల్వపెరుంతగై సైతం పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం జూన్ 06,(తెలంగాణ వాణి) బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సితాలక్ష్మి ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని,ఈ పర్వ దినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని ,ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొన సాగుతుందని తన సందేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పేర్కొన్నారు. ,పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహు కరించారని కాపు సీతాలక్ష్మి చెప్పారు.ముస్లిం మైనా రిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు.బాల్య వివాహాలను అరి కట్ట డానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందించారని వివరించారు.విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు.ఈ



## తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోపై దాడి

అమలాపురం, జూన్ 06: అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అయినవిల్లి తాహశీల్దార్ సి. నాగలక్ష్మమ్మపై ఓ వ్యక్తి కొడవలితో దాడి చేసేందుకు యత్నించాడు. ఈ ఘటనలో ఆమె చేతికి స్వల్ప గాయమైంది. అయితే దాడి చేసిన వ్యక్తికి మతి స్థిమితం లేదని స్థానికులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం ఎమ్మార్వో కార్యాలయంలో తాహశీల్దార్ సి. నాగలక్ష్మమ్మను కలిసేందుకు జోగిరాజుపాలెంకు చెందిన మీసాల సత్యనారాయణ వచ్చారు. ఆ క్రమంలో కార్యాలయంలోనికి వెళ్లి.. తాహశీల్దార్‌పై కత్తితో దాడి చేసేందుకు యత్నించాడు. ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది వెంటనే స్పందించారు. దీంతో ఆతడిని వారు పట్టుకొన్నారు.అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని.. ఈ దాడికి యత్నించిన వ్యక్తి మీసాల సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. ఇక ఈ దాడిలో స్వల్ప గాయమైన తాహశీల్దార్ సి. నాగలక్ష్మమ్మ వెంటనే స్థానిక ఆసుపత్రికి వెళ్లి ప్రాథమిక చికిత్స చేయించుకున్నారు. మరోవైపు ఎమ్మార్వో దాడి ఘటనపై జిల్లా కలెక్టర్ ఆర్. మహేశ్ కుమార్ స్పందించారు. ఈ దాడి ఘటనపై తాహశీల్దార్‌కు స్వయంగా ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కలెక్టర్ ఆదేశించారు.

# డిసైడ్



ప్రభుత్వం ఏదైనా.. ముఖ్యమంత్రిగా ఎవరున్నా.. కొన్ని విషయాల్లో ఒకే విధానాన్ని ఫాలో కావాల్సిందే తప్పించి.. తాము అనుకున్నది చేయలేని పరిస్థితి. మిగిలిన ముఖ్యమంత్రుల కంటే భిన్నంగా వ్యవహరించాలని డిసైడ్ అయినా.. ఎదురుదెబ్బలు ఖాయం. ప్రభుత్వం ఏదైనా.. ముఖ్యమంత్రిగా ఎవరున్నా.. కొన్ని విషయాల్లో ఒకే విధానాన్ని ఫాలో కావాల్సిందే తప్పించి.. తాము అనుకున్నది చేయలేని పరిస్థితి. మిగిలిన ముఖ్యమంత్రుల కంటే భిన్నంగా వ్యవహరించాలని డిసైడ్ అయినా.. ఎదురుదెబ్బలు ఖాయం. ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రులు అనవసరమైన డ్యామేజ్ కు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా మసులుకుంటారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల అంశంగా చెప్పాలి. ఈ విషయాన్ని కాస్తంత ఆలస్యంగా గ్రహించినట్లుంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేసీఆర్ పదేళ్ల ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా అప్పులు చేయటం.. డాబు ఖర్చులు చేసి.. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరే నాటికి.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. సామాన్యుడికి సలహాదారు పదవి..! చంద్రబాబు షాకింగ్ డెసిషన్ దీంతో.. రాష్ట్ర దారుణ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నించిన రేవంత్.. ఆ క్రమంలో తొందరపాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి అప్పులు పుట్టటం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలనతో తెలంగాణ ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని హైలెట్ చేయటం ఆయన ఉద్దేశమైతే.. ఆయన చేసిన వ్యాఖ్యలు తెలంగాణ పరువు తీసేలా మాట్లాడుతున్నారన్న భావన కలిగేలా చేశాయి. తెలంగాణ ఇమేజ్ డ్యామేజ్ చేస్తున్నారన్నట్లుగా కొన్ని వర్గాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన పరిస్థితి. ఇలాంటి వేళలోనే ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ల మీద స్పందించిన సీఎం రేవంత్.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బందికరంగా ఉందన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. తనను కోసినా ఉద్యోగుల డిమాండ్లను ఆమోదించేది లేదంటూ చేసిన వ్యాఖ్యలు ఆయన ఇమేజ్ ను దారుణంగా దెబ్బ తీసిన పరిస్థితి. నిజానికి ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల్ని చెప్పాల్సిన రీతిలో చెప్పి.. కాస్త ఓపిగ్గా ఎదురుచూస్తే.. వారి సేవలకు తగిన రీతిలో తమ ప్రభుత్వం స్పందిస్తుందన్న సంకేతాన్ని ఇచ్చి ఉంటే ఎలాంటి పంచాయితీ ఉండేది కాదు. అందుకు భిన్నంగా ఖర్చుల పెంపు విషయంలో తానెంత కఠినంగా ఉంటానన్న విషయాన్ని సీఎం రేవంత్ చెప్పిన వైనం ప్రభుత్వంపై ప్రభుత్వ ఉద్యోగుల మండిపడేలా చేసింది. ఎంపీ అభ్యర్థిగా కమల్ హాసన్ నామినేషన్ ఈ ఆగ్రహాన్ని ముఖ్యమంత్రి గుర్తించినట్లుగా కనిపిస్తోంది. తాజాగా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని డిసైడ్ చేయటం దీనికి నిదర్శనంగా చెబుతున్నారు. ఒక కరువు భత్యాన్ని వెంటనే.. మరో డీఏను వచ్చే ఏప్రిల్ లో ఇవ్వాలన్న నిర్ణయాన్ని తాజాగా నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ప్రభుత్వానికి ఉద్యోగులు 57 డిమాండ్లను ఇవ్వగా.. వాటిని పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాల్నిఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరికొన్నింటిని పరిశీలనకు స్వీకరించినట్లుగా పేర్కొన్నారు. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డీఏల్లో ఒకటి వెంటనే చెల్లించి.. అప్పటి నుంచి బకాయి పడిన సొమ్మును 28 వాయిదాల్లో చెల్లిస్తామని పేర్కొన్నారు. మరో డీఏను వచ్చే ఏప్రిల్ లో ప్రకటించాలని నిర్ణయించారు. ఉద్యోగులు హెల్త్ కార్డులు ఇవ్వాలని అడుగుతున్నారని.. ఈ పథకం కింద ప్రతి ఉద్యోగి రూ.500 చొప్పున ఇవ్వాలని.. ఏడాది పాటు వాళ్లు జమ చేసిన సొమ్మునకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిసైడ్ చేశారు. ఒక ట్రస్టును ఏర్పాటు చేసి.. ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా సదరు ట్రస్టు ద్వారా సేవలు అందించాలని నిర్ణయించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల బిల్లుల్ని పెండింగ్ లో పెట్టింది. ఈ బిల్లుల్ని క్లియర్ చేయటానికి ప్రతి నెలా రూ.700 కోట్లు తగ్గకుండా చెల్లించేందుకు డిసైడ్ చేశారు. నెల వారీగా క్లియర్ చేస్తారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టేట్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని.. ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. జీవో 317లో మరికొన్ని విభాగాల్ని చేర్చాలని నిర్ణయించారు. సచివాలయంలో ఉద్యోగుల కోటా 12.5 శాతం ఉండాలని.. మెడికల్ ఇన్ వాలిడేషన్ కమిటీ ఏర్పాటుకు ఓకే చెప్పారు. రిటైర్డు ఉద్యోగుల్ని మళ్లీ విధుల్లోకి తీసుకోకూడదని నిర్ణయించారు. డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీల సమావేశాల్ని రెగ్యులర్ గా నిర్వహించాలని నిర్ణయించారు. ఎన్నికల సమయంలో బదిలీ చేసిన అధికారుల్ని పాత స్థానాలకు పంపాలన్న డిమాండ్ కు ఆమోదం తెలిపారు. జిల్లా పరిషత్ లకు సంబంధించి కారుణ్య నియామకాలను చేపట్టాలని.. నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు ఆమోదం పలికారు. అంగన్ వాడీ టీచర్ల రిటైర్మెంట్ ప్రయోజనాల్ని రూ.2 లక్షలకు పెంచేందుకు సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల వాహన అద్దెల్ని వెంటనే క్లియర్ చేయటంతో పాటు.. వారికిచ్చే ధరను పెంచాలని నిర్ణయించారు. ఇలా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలకు సానుకూలంగా స్పందించిన వైనం చూసిన తర్వాత.. వరాల మూట విప్పే ముందుకు 'కోసుడు' (నన్నునిలువునా కోసినా నేనేం ఇవ్వలేను) మాటలు మాట్లాడకుండా ఎంత బాగుండేదన్న మాట వినిపించటం గమనార్హం. అందుకే అంటారు.. ఇచ్చేది ఇస్తూనే.. తిట్టించుకోవటం అవసరమా? అని. ఇప్పటికైనా సీఎం రేవంత్ గత తప్పుల్ని రిపీట్ చేయకుంటే బాగుండు.

# మళ్లీ పాత పాట



తాజా సభలో ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఒకవైపు రాజకీయంగా ముఖ్యమైన డిమాండ్‌ను గుర్తుచేస్తూ, మరోవైపు వ్యంగ్యానికి కూడా ఆస్కారం ప్రధాని నరేంద్ర మోదీ సభలో కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీశాయి. చినాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ఎదురుగానే ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తనకు "ప్రమోషన్ ఎప్పుడు వస్తుంది?" అంటూ వ్యంగ్య ధోరణిలో ప్రశ్నించారు. - 2014లో సీఎం.. ఇప్పుడు డిమోషన్! ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, "2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాను. కానీ ఇప్పుడు కేంద్రపాలిత ప్రాంతానికి సీఎంగా కొనసాగుతున్నాను. అంటే అప్పటితో పోలిస్తే ఇది ఒక రకమైన డిమోషనే. అయితే, అప్పట్లో రైల్వేశాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్‌గా ప్రమోట్ అయ్యారు. త్వరలో నేను కూడా ప్రమోట్ అవుతానని ఆశిస్తున్నాను. దీన్ని సరిదిద్దేందుకు ఎక్కువ సమయం పట్టదని నేను అనుకుంటున్నాను" అని ప్రధాని మోదీ ఎదుటే వ్యాఖ్యానించారు.రాష్ట్ర హోదాపై ఎప్పటికీ అంచనా వేయలేం జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణ విషయంలో ఒమర్ అబ్దుల్లా గతంలో అనేకసార్లు కేంద్రాన్ని ప్రశ్నించారు. అయితే గతంలో జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకుల ప్రాణాలు కోల్పోవడంతో, తన డిమాండ్‌కు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్టు ప్రకటించారు. "ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని అడగడం సిగ్గుచేటు. మా రాజకీయాలు చౌకబారు కావు. తగిన సమయానికే డిమాండ్ చేస్తాం" అని అప్పట్లో వెల్లడించారు ఉగ్రవాదులను పట్టుకునే బాధ్యత పాకిస్తాన్‌కా? ఐరాస నిర్ణయంపై ప్రపంచవ్యాప్తంగా ఆశ్చర్యం! –నేషనల్ కాన్ఫరెన్స్ విజయంతో తిరిగి బాధ్యతలు 2024లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి విజయంతో ఒమర్ అబ్దుల్లా జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఆయన రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. - మరోసారి కేంద్రాన్ని అడుగుతున్నా.. తాజా సభలో ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఒకవైపు రాజకీయంగా ముఖ్యమైన డిమాండ్‌ను గుర్తుచేస్తూ, మరోవైపు వ్యంగ్యానికి కూడా ఆస్కారం కలిగించాయి. తన పదవిని "డిమోషన్"గా అభివర్ణించడం ద్వారా ఒమర్ అబ్దుల్లా ప్రజల భావోద్వేగాలను ప్రస్తావించడమే కాకుండా, కేంద్రాన్ని తనదైన శైలిలో మరొకసారి చురక అంటించినట్టు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా ఎప్పుడు పునరుద్ధరించబడుతుంది? ఒమర్ అబ్దుల్లాకు "ప్రమోషన్" ఎప్పుడు వస్తుంది? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సిన సమయం ఇంకా దూరంగానే కనిపిస్తోంది.

# భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే పహల్గామ్ దాడి లక్ష్యం

జమ్మూకాశ్మీర్:
ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, దేశ ప్రజల ఐక్యత ఈ దాడులను తిప్పికొట్టాయని వెల్లడించారు. పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదన్నారు. ఈ దాడి భారతదేశంలో అల్లర్లు రెచ్చగొట్టి, శాంతిని అస్థిరపరచాలనే లక్ష్యంతో జరిగిన వ్యూహాత్మక చర్య అని మోదీ వ్యాఖ్యానించారు. చీనాబ్



వంతెనను పరిశీలించిన ప్రధాని మోదీ దాన్ని నిర్మించిన కార్మికులతో మాట్లాడారు. ఆ తర్వాత, అదే ట్రాక్‌పై నిర్మించిన అంజి వంతెననూ ఆయన ప్రారంభించారు. దేశంలో కేబుల్ స్టేడ్ టెక్నాలజీపై నిర్మించిన మొట్టమొదటి రైల్వే వంతెన ఇది. ఈ చారిత్రాత్మక వంతెన కాశ్మీర్ లోయను మొత్తం భారతదేశంతో అనుసంధానించడమే కాకుండా, ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. దీంతోపాటు కాట్రా, శ్రీనగర్‌లను కలిపే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు ద్వారా జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణం 3 గంటలు తగ్గనుంది. చీనాబ్, అంజీ వంతెనలను భారతదేశ ఇంజనీరింగ్ శక్తి, ఆకాంక్షల సంకేతంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెనలు ఈఫిల్ టవర్ కంటే ఎత్తైనవని, పీర్ పంజాల్ కొండల సవాళ్లను అధిగమించి నిర్మించారని పేర్కొన్నారు. ఈ వంతెనలు కేవలం ఇంజనీరింగ్ అద్భుతాలు మాత్రమే కాదని, కాశ్మీర్ ఆర్థిక వృద్ధికి కొత్త శకాన్ని తీసుకొస్తాయని మోదీ వెల్లడించారు. ఈ వంతెనల ద్వారా కాశ్మీర్ ఆపిల్స్ జాతీయ మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, సమయానికి చేరుకుంటాయన్నారు. దీనివల్ల స్థానిక రైతులకూ లాభం చేకూరుతుందని ప్రధాని మోదీ చెప్పారు.

# తొక్కిసలాట ఘటన...
## సీఎం రాజకీయ కార్యదర్శిపై వేటు



కర్ణాటక:
కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య (%వాఱుఽయుఖుతీఖుఎఖుఖుష్ట్ర%) రాజకీయ కార్యదర్శి కె.గోవిందరాజ్‌ను ఆ పదవి నుంచి తొలగించారు. ఆయన నియమాకాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చినట్టు ఒక అధికారిక ప్రకటన తెలిపింది. ఆర్‌సీబీ ఐపీఎల్ టీమ్ విజయోత్సవం సందర్భంగా బెంగళూరులోని స్టేడియంలో ఈనెల 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది దుర్మరణ పాలయ్యాయి. ఈ నేపథ్యంలో గోవిందరాజ్‌కు ఉద్వాసన చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఆయనను తొలగించడానికి కారణం ఏమిటనేది అధికారిక ప్రకటనలో వెల్లడించలేదు. ఆర్‌సీబీ ఐపీఎల్ టీమ్ విజయోత్సవాన్ని విభేదిస్తూ తాను సీఎంకు సలహా ఇచ్చానని గోవిందరాజ్ పేర్కొన్నట్టు ఒక కథనం వచ్చింది. అయితే తన మాటలను వక్రీకరించారని, ఈ అంశంపై తాను ఎప్పుడూ ముఖ్యమంత్రికి సలహా ఇవ్వలేదని గోవిందరాజ్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రికి సలహా ఇవ్వడానికి నేనెవర్ని? అని ఆయన ప్రశ్నించారు. విషాదంతంగా మారిని ఫెలిసిటేషన్ ఈవెంట్ ప్లానింగ్, నిర్ణయం విషయంలో తనకెలాంటి ప్రమేయం లేదన్నారు. క్రికెట్‌కు సంబంధించిన విషయంలో తాను ఎలాంటి బ్రీఫింగ్ ఇవ్వలేదని, నిజానికి తాను కర్ణాటక ఒలంపిక్ అసోసియేషన్‌కు హెడ్‌గా ఉన్నానని చెప్పారు. ఆ కారణంగా క్రికెట్ సెలబ్రేషన్‌పై తాను సలహాలివ్వడం సరికాదన్నారు. కాగా, తొక్కిసలాట ఘటన అనంతరం బెంగళూరు సిటీ పోలీస్ కమిషనర్ బి.దయానంద సహా పలువురు ఐపీఎస్ అధికారులను కర్ణాటక పోలీసులు సస్పెండ్ చేశారు. సిటీ కొత్త పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీమంత్ కుమార్ సింగ్ శుక్రవారంనాడు బాధ్యతలు చేపట్టారు.

# కంటోన్మెంట్ పరిధిలో హైడ్రా కూల్చివేతలు..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచే ప్యాట్ని నాలా వెంట నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. కంటోన్మెంట్ పరిధిలో తొలిసారి హైడ్రా కూల్చివేతలు చేస్తోంది. గురువారం కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. పలు నిర్మాణాలతో ప్యాట్ని నాళా కుచించుకుపోయినట్లు గుర్తించారు. ఈ కారణంగా భారీ వర్షాలు కురిస్తే.. కంటోన్మెంట్ ముంపు భారిన పడుతుందని భావించి ఈ మేరకు కూల్చివేతలు చేపట్టారు. కంటోన్మెంట్ అధికారుల సహకారంతో ప్యాట్ని నాళా వెంట నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు.

**అల్వాల్‌లో హైడ్రా కూల్చివేతలు..**

కాగా గురువారం అల్వాల్‌లోని చిన్నరాయుని చెరువులో ఆక్రమణలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఉదయాన్నే బుల్డోజర్లు, ఎక్స్‌కావేటర్లతో చిన్నరాయుని చెరువు వద్దకు చేరిన హైడ్రా సిబ్బంది చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన భవనాలను నేలమట్టం చేశారు. ఈ క్రమంలో నిర్మాణదారులకు, హైడా అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసులు మోహరించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో భవన నిర్మాణాలపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో కూల్చివేతలు చేపట్టారు.

కాగా నిజాం కాలంలో 20 ఎకరాల పైచిలుకు విస్తరించిన అల్వాల్ చెరువు.. ఇప్పుడు 9 ఎకరాలకు పరిమితమైపోయింది. మానవ నిర్మితమైన ఈ చెరువు.. ఒకప్పుడు పశువులు, పక్షులకు ఆవాసంగా.. తాగునీటి అవసరాలు తీర్చే కల్పతరువుగా ఉండేది. ఇప్పుడు తన ప్రభావాన్ని క్రమంగా కోల్పోతూ వస్తోంది. గృహ సంబంధ వ్యర్థాలు, కాలుష్యకారకాలు పెరిగి.. చెరువు మొత్తం మురికికూపంగా మారిపోయింది. ఆక్రమణలతో కుచించుకుపోయింది. హైడ్రా హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలను తొలగించడం, చెరువులను రక్షించడం, నగరాన్ని వరదల నుంచి కాపాడడం వంటి పనులు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రాను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణల నుంచి కాపాడేందుకు ఇప్పటికే వందల సంఖ్యలో కట్టడాలను కూల్చివేసింది. మరోవైపు హైడ్రా రాజకీయంగా కూడా హాట్ టాపిక్ అయ్యింది.






## సంపాదకీయం

### నిజాలు దాచిపెట్టి.. జిడిపి కనికట్టు

దేశంలో జిఎస్‌టి (గూడ్స్ అండ్ సర్వీస్ పన్ను) వసూళ్లు బాగా పెరిగాయి. మే నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ. 2 లక్షల కోట్లను దాటింది. ఏప్రిల్‌లో జరిగిన లావాదేవీల వల్ల మే నెలలో దాని ఫలితాలు కనిపించాయి. ఆర్థిక అస్థిరత నెలకొన్న పరిస్థితుల్లో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలు అల్లకల్లోలమై ప్రపంచ వాణిజ్యం గందరగోళంలో పడిన తరుణంలో ఈ విధంగా జిఎస్‌టి వసూళ్లు అమాంతంగా పెరగడం ఆశ్చర్యమే. వాణిజ్యం పుంజుకుని దిగుమతుల నుంచి 25 శాతం ఆదాయం పెరిగింది. జిఎస్‌టి రెండింతలు పెరగడం బలమైన ఆర్థిక కార్యకలాపాలకు, పన్నుల వసూలు వ్యవస్థలో పరిపక్వతకు సంకేతాలుగా ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. 2025లో భారత్ 7.4 శాతం జిఎస్‌టితో ప్రపంచ నాలుగో ఆర్థిక వ్యవస్థగా రూపొందడానికి జపాన్‌ను అధిగమిస్తుందని ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) బాహాటంగా ప్రకటించింది. ఇవి గుర్తింపదగిన మైలురాళ్లుగా చెప్పుకున్నప్పటికీ సంపూర్ణ స్థూలదేశీయోత్పత్తి (జిడిపి) ఆధారంగా మాత్రమే పోలికలు ఉంటాయి. కానీ ప్రస్తుత జీవన వాస్తవాలపై జిడిపి పరిమిత అంతర్ దృష్టిని అందిస్తుంది. ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి సంపూర్ణ జిడిపి గణాంకాలు మాత్రమే ఉపయోగపడతాయి. కానీ సంపద పంపిణీ ఎలా చేయబడుతుందో, దేశం ఎలా అభివృద్ధి చెందిందో, ప్రజలు ఎలా విలవిల్లాడుతున్నారో, తదితర వాస్తవాలను పట్టుకోలేకపోతున్నాయి. జనాభా పరిమాణం, జీవన వ్యయం, ఆదాయ అసమానతలను కప్పిపుచ్చుతున్నాయి. ఒక దేశం మొత్తం మీద పెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండవచ్చు. కానీ అది తప్పనిసరిగా సంపదకు అనుగుణంగా ఉండదు. అలాగే అభివృద్ధి చెందిన జీవన ప్రమాణాలను ప్రతిబింబించదు. ఉదాహరణకు భారత్ సంపూర్ణ జిడిపి (బిలియన్ డాలర్లలో) 2000 సంవత్సరంలో 468.4 బిలియన్ డాలర్ల నుంచి 2025 లో 4,187 బిలియన్ డాలర్లకు పెరిగినట్టు అంచనా వేయబడింది. ఈ ప్రక్రియలో జపాన్ గణాంకాలను తృటిలో అధిగమించడమవుతోంది. కానీ వాస్తవాలను విశ్లేషిస్తే భారతదేశ తలసరి స్థూల దేశీయోత్పత్తి (జిడిపి పెర్ కేపిటా) అంటే ఒక సంవత్సరంలో ఒక వ్యక్తికి లభించే సగటు ఆదాయం%ౌ% 2025లో జపాన్ తలసరి ఆదాయం కన్నా 12 రెట్లు తక్కువగానే ఉంది. ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పడానికి పోలెండ్‌ను మనం పోల్చిచూద్దాం. దిగువ మధ్యాదాయం నుంచి అధిక ఆదాయ ఆర్థికానికి తరచుగా త్వరితంగా పరివర్తన చెందే దేశంగా ప్రస్తావించబడుతోంది. పోలెండ్ మొత్తం జిడిపి చూస్తే భారత జిడిపి కన్నా నాలుగు రెట్లు చిన్నది. కానీ పరిశీలిస్తే ఆ దేశం తలసరి జిడిపి తొమ్మిది రెట్లు ఎక్కువ. ఆర్థిక వృద్ధి అన్నది దేశ పురోగతికి ముఖ్యమైన సూచిక. అదే విధంగా సామాజిక, విద్య, ఆరోగ్య రంగాలతోపాటు ప్రజాస్వామ్య సూచికలు సాధించిన పురోగతిని అంచనా వేయడం కూడా అంతే ముఖ్యం. ఇవన్నీ వాస్తవ పురోగతిని లెక్కకట్టడానికి అర్థవంతమైన ప్రమాణాలు. రెండు దశాబ్దాల నాటి డేటా ఆధారంగా భారత్, పోలెండ్, జపాన్ దేశాల పురోగతిని పరిశీలిస్తే మొట్టమొదట ఉద్యోగాల స్వభావాన్ని లెక్కలోకి తీసుకోవాలి. 2023 వరకు భారత దేశ శ్రామికశక్తి 45% ఇంకా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటోంది. దీనికి విరుద్ధంగా పోలెండ్, జపాన్ దేశాల్లో ఈ పరిస్థితి 10 శాతం కన్నా తక్కువగా ఉంది. ఆయా దేశాల్లో పారిశ్రామిక, సేవా రంగాల్లో ఉద్యోగాలు 10 శాతం మించి పెరిగాయి. ఇక సాధారణ ఉపాధిలో వేతనాలు, జీతాలు పొందే కార్మికుల వాటాను పరిశీలిస్తే ఎవరైతే అధికారిక ఒప్పందాల్లో ఉన్నారో వారు భారత్‌లో 2023లో కేవలం 23.9% మాత్రమే ఉండగా, జపాన్‌లో 91%, పోలెండ్‌లో 80.1% ఉన్నారు. కాలేజీ స్థాయి చదువుల్లో 2022లో భారత్‌లో 32.7% మాత్రమే నమోదు ఉండగా, జపాన్‌లో 65%, పోలెండ్‌లో 75% ఉంది. ఆరోగ్యం విషయంలో భారత్‌లో వ్యక్తి సరాసరి గరిష్ఠ ఆయుర్దాయం 72 ఏళ్లు కాగా, జపాన్‌లో 84 ఏళ్లు, పోలెండ్‌లో 78.5 ఏళ్లుగా ఉంది. ఆరోగ్య సంరక్షణ ఎంతవరకు ప్రాప్తిస్తుందో అన్నది ఆ దేశంలోని శిశు మరణాల రేటును ప్రతిబింబిస్తుంది. ఏడాది లోపు వయసున్న శిశువుల్లో వెయ్యి జననాల్లో ఎన్ని మరణాలు ఉన్నాయో దానిని బట్టి ఆరోగ్య సంరక్షణను పరిగణించవచ్చు ఆయా దేశాల్లో శిశు మరణాల రేటు 2000 నుంచి 2023 మధ్య కాలంలో సగానికి సగం తగ్గగా, భారత్‌లో ఈ రేటు 24.5 శాతం వరకు ఉంది. జపాన్, పోలెండ్ దేశాల్లో వెయ్యి జననాల్లో ఐదు కన్నా తక్కువ మరణాల రేటు ఉంది. ఇవన్నీ కలిపి మానవ అభివృద్ధి సూచికను ఆయా దేశాల్లో సూచిస్తాయి. ఆరోగ్యం, విద్య రంగాలు, జీవన వ్యయం ఈ విధంగా మొత్తం సాధించిన లక్షాలను మానవ అభివృద్ధి సూచిక కింద పరిగణిస్తారు. ఇది 0 నుంచి 1 మధ్యలో లెక్కిస్తారు. 1 అన్నది ఎక్కువ మానవాభివృద్ధి కింద వస్తుంది. భారత్ హెచ్‌డిఐ (మానవాభివృద్ధి సూచిక) 2023 లో 0.635 గా చాలా కనీసంగా పరిగణింపబడగా, జపాన్, పోలెండ్‌ల్లో 0.9 మార్కును దాటింది. ఇది ఎక్కువ మానవాభివృద్ధికి సంకేతం. భారత తలసరి ఆదాయం ప్రస్తుత ధరల వద్ద రూ. 1,72,000 కు చేరినట్టు జాతీయ గణాంక కార్యాలయం వెల్లడించింది. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చాక దాదాపు 99 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుత ధరల వద్ద తలసరి ఆదాయంలో వచ్చిన వృద్ధి చాలా తక్కువని ప్రముఖ ఆర్థికవేత్తలు చెబుతున్నారు. తలసరి ఆదాయం దేశ ప్రజల ఆదాయాల సగటు అని, సగటు ఎప్పుడూ ఆర్థిక అసమానతలను ప్రతిబింబించదని పేర్కొన్నారు.

## మెదక్ జిల్లా గిరిజన విద్యార్థిని విద్యార్థుల బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తు

### జిల్లా అధికారి నీలిమ



మెదక్ జిల్లా జూన్ 6: (తెలంగాణ వాణి ప్రతినిధి)

2025-26 విద్యా సంవత్సరమునకు గాను గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పాఠశాల లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశాలపై గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ మాట్లాడుతూ 26 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు టెస్టు అవైలబుల్ పాఠశాలలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని , జిల్లాలో మొత్తం 49 ఖాళీలు ఉండగా అందులో 3వ తరగతిలో (25) సీట్లు, 5వ తరగతిలో (12) సీట్లు మరియు 8 వ తరగతిలో (12 )సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందినవారు అయి ఉండాలని, బాలికలకు 33% సీట్లు రిజేర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించబడును. కావున ప్రవేశం కొరకు అన్ని గిరిజన తెగలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు సేయింట్ జోసెఫ్ హైస్కూల్ సంగారెడ్డి, విద్యారణ్య ఆవాస విద్యాలయం సిద్దిపేట పాఠశాల లలో ప్రవేశం కల్పిస్తామని వివరించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్: జూన్ 06 (తెలంగాణ వాణి)

నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని శంకరంపేట్ (ఏ) మండలంలోని టెంకటి గ్రామానికి చెందిన గడ్డం సాయమ్మ ఆసుపత్రి ఖర్చుల కొరకుముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 16,000 రూపాయలు,మర్చట్ పల్లి గ్రామానికి చెందిన శైలజ , ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 39,000 రూపాయలును బూరుగుపల్లి గ్రామానికి చెందిన సాయిలు, ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 14,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ వైస్ ఎంపీపీ రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,సుభాష్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు మాణిక్ రెడ్డి,కోణం అంజయ్య, కిష్టయ్య, అంజయ్య, విట్టల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య, కాశి తరలి వెళ్లిన పేరిని నృత్య కళాకారులు



నారాయణఖేడ్: జూన్ 06 (తెలంగాణ వాణి)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని నమ్మోహన నాట్యాలయం గురూజీ తోట ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గత కొన్ని రోజులుగా పేరిని,భారత నాట్యంలో శిక్షణ ఇస్తున్నారు, ఈ నేపథ్యంలో కాశీలో అక్షయ కల్చరల్ ఆధ్వర్యంలో నాట్య నిరాజనం చేయడానికి నారాయణకేడ్ నుంచి 15 మంది కళాకారులు బయలుదేరారు, మంగల్ పేట్ భవానిమందిరంలో యలమంచి మోహన్ జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి బయలుదేరారు, కాశి ,అయోధ్యలో ప్రదర్శన ఇవ్వనున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్



సంగారెడ్డి: జూన్ 06(తెలంగాణ వాణి)

సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలోని పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే కమిషనర్ తో చర్చించారు.

## మెదక్ స్వర్ణకారులను ఆదుకోవాలి



మెదక్ జిల్లా జూన్ 6: (తెలంగాణ వాణి ప్రతినిధి)

శుక్రవారం రోజున విలేఖరి సమావేశంలో మెదక్ పట్టణ స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షులు సిద్ధిరాములు చారి మాట్లాడుతూ మెదక్ లో ని స్వర్ణకారులు రోజురోజుకు పనులు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అంతేకాకుండా కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థ పెరుగుతున్న బంగారం ధరలు స్వర్ణకారుల యువనోపాధిని దెబ్బతీస్తున్నాయని చాలామంది వృత్తిదారులకు పనులు లేక ఇబ్బంది పడుతున్నారు పల్లెటూరులో పనులు నడవలేక పట్టణాలలో కి వచ్చి స్థిరపడినప్పటికీ రోజు రోజుకి వృత్తిపరి కనుమరుగవడంతో స్వర్ణకారుల కార్మికులు భార్యాబిడ్డలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడడంతో చేయి జాడక ముందే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్వర్ణకారులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి ని ఆదుకోవాలని మెదక్ పట్టణ స్వర్ణకారుల సంఘ ఉపాధ్యక్షులు సిద్ధిరాములు చారి కోరుచున్నారు

# కరీంనగర్ డివిజన్లు చిన్నాభిన్నం

- అభ్యంతరాలు పై పునర్విభజన చేయండి.
- చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ వినతిపత్రం.



కరీంనగర్ బ్యూరో జూన్ 06 (తెలంగాణ వాణి)

కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేల సత్పతి ని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు. ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను మరియు నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



చిగురుమామిడి జూన్ 06 ( తెలంగాణ వాణి విలేఖరి )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల విషయంలో కొంతమంది నాయకులు, అధికారులతో కుమ్మక్కయ్యి పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యాయ్యి స్థానిక ఎంపిడివో కార్యాలయానికి ముట్టడించారు. అనంతరం మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తో కలిసి వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, దానికి అధికారులు వంత పాడడం సరియైన పద్ధతి కాదని అన్నారు. ఎంతో పారదర్శకంగా ఎంపిక చేయాల్సిన అధికారులే ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు విని తప్పిదాలు చేయడాన్ని బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. అలాగే రాజీవ్ యువ వికాస విషయం లో కూడా చాలా తప్పిదాలు చేశారు అన్నారు. ఇప్పటికైనా అనర్హులుగా ఉన్నటివంటి వాళ్ళని గుర్తించి నిజమైన అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, రాజివ్ యువ వికాస లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులని అధికారులని, ఎక్కడిక్కడ ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, బొయిని శంకర్, ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, బుర్ర తిరుపతి, తోడేటి శ్రీనివాస్, కత్తుల రమేష్, నాగెల్లి రాజిరెడ్డి, రావుల ఎంకన్న, నారాయణ, పిల్లి వేణు, బిల్లా వెంకట్ రెడ్డి,సన్నీళ్ల మల్లేశం, బోయిని రమేష్,కో అప్షన్ సభ్యులు మాక్బుల్ పాషా, సీనియర్ నాయకు శరబంధ రెడ్డి, మహంకాళి కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ



కరీంనగర్:

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడా దిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమ స్యలను ఇంత వరకు పరిష్క రించలేదన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజురాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలో ఆయిల్ ఫామ్ మొదటి పంటగా 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటి ఆయిల్ ఫామ్ గెలల కోతకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుకు రైతులందరూ ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసరెడ్డి అనే రైతు సెప్టెంబర్ 2011లో 2.50 ఎకరాలలో 150 చెట్లు నాటడం జరిగిందని, నాలుగు సంవత్సరాల తర్వాత కోతకు రావడం జరిగిందని, ఇదే స్ఫూర్తిని తీసుకొని మిగతా రైతులకు కూడా ఆయిల్ ఫామ్ ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కలెక్టర్ సూచన మేరకు ఉపాధి హామీ పథకంలో కూడా అంతర కృషికి కలుపు తీయడం చేర్చాలని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించాలని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. . మరియు శ్రీనివాస్ రెడ్డి పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ ఆయిల్ ఫామ్ తోట వేసినందుకు శ్రీనివాసరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో కేసు కళ్యాణ్ కర్, ఆర్టికల్చర్ అధికారి మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు,పాల్గొన్నారు.



## ముంగి గ్రామంలో రెవెన్యూ సదస్సు.

జహీరాబాద్/న్యాల్కల్: జూన్ 06(తెలంగాణ వాణి ప్రతినిధి)

న్యాల్కల్ మండలంలోని ముంగి గ్రామంలో శుక్రవారము నాడు నూతన రెవిన్యూ చట్టం భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రభులు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్ర పరిధిలోని ముంగి గ్రామంలో శుక్రవారము భూ వివాదాల సమస్యల పరిష్కారానికై రెవిన్యూ సదస్సు కార్యక్రమాన్ని పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ నెల 3 నుంచి 20 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. భూమి సంబందించిన సమస్యలు ఉన్నట్లు అయితే రెవిన్యూ సదస్సు సమావేశంలో దరఖాస్తులు ఇచ్చినట్లు అయితే తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రాజిరెడ్డి జూనియర్ అసిస్టెంట్ బి అశోక్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ రికార్డ్ అసిస్టెంట్ రాములు కంప్యూటర్ ఆపరేటర్ మొహమ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఈద్-ఉల్-అధా (బక్రీద్) పండుగ సందర్భంగా మెరుగైన పరిశుభ్రత సేవల



జహీరాబాద్/కోహిర్: జూన్ 06(తెలంగాణ వాణి ప్రతినిధి)

కోహిర్ మండల జమాతే ఇస్లామీ హింద్ కోహీర్.ఆధ్వర్యంలో మున్సిపాల్ కమిషనర్ ను ఈద్-ఉల్-అధా (బక్రీద్) పండుగ ఒక లేఖ పత్రాన్ని సమర్పిస్తూ రేపు రాబోయే ఈద్-ఉల్-అధా (బక్రీద్) పండుగ సందర్భంగా మెరుగైన పరిశుభ్రత సేవలను నిర్ధారించడం గురించి మా ఆందోళనను తెలియజేయడానికి మేము వ్రాస్తున్నాము. బక్రీద్ అనేది 3 ప్రధాన మతపరమైన వేడుకల రోజులలో జరుపుకుంటుంమని. 7 జూన్ నుండి 9 జూన్ 2025 వరకు ఈ పండుగ రోజున ముస్లింలు ప్రవక్త ఇబ్రహీం (అ) సున్నత్‌ను అనుసరించి మత విశ్వాసంలో భాగంగా ఆచారబద్ధమైన జంతులను బలి ఇస్తారు.ఈ 3 రోజుల పండుగ పెద్ద బలి, ఇది చుట్టుపక్కల అవాంఛిత వ్యర్థాలను పెంచుతుంది.కాబట్టి ఇళ్ల నుండి వ్యర్థాలను సేకరించి, జనసాంద్రత ఉన్న ప్రాంతానికి దూరంగా నియమించబడిన ప్రదేశానికి పారవేయడం ద్వారా శుభ్రమైన మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.కోహిర్ పౌరులకు పెద్ద డిస్పోజల్ బ్యాగులను అందించమని మేము మిమ్మల్నిఅభ్యర్థిస్తున్నాము,తద్వారా వారు వ్యర్థాలను సంచిలో వేయవచ్చు మరియు తరువాత దానిని మున్సిపల్ కార్మికులు సేకరించవచ్చు. దీని ద్వారా కోహిర్ పరిశుభ్రమైన మరియు పరిశుభ్రమైన నగరంగా ఉండేలా మేము నిర్ధారించుకోవచ్చు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన బడిబాట



హుజరాబాద్ జూన్ 6 తెలంగాణ వాణి విలేఖరి రూరల్

మండలంలోని సిర్సపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, డిపిపి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి సిబ్బంది కలిసి బడిబాట కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. ఉపాధ్యాయులు అందరూ గ్రామ వీధుల్లో తిరుగుతూ 6 నుండి 14 సంవత్సరాల వయసుగల పిల్లల జాబితాను సేకరిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడారు. గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ 2025- 26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని తెలియజేస్తూ,ఆరు నుండి 14 సంవత్సరాల వయసు గల పిల్లలు ఉండాల్సిన చోటు బడి అని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలు బలోపేతం కావడానికి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వం కల్పించే వసతులను పొందాలని సూచించారు. బడిబాటలో భాగంగా ఈ సంవత్సరము ఎక్కువ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసం రజిని, డీపీఇపి పాఠశాల ఇ%శీ%న్చార్జి ప్రధానోపాధ్యాయులు తాళ్ల తిరుపతి, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, సదానందం, జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు మరియు అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డిండి మండల ఎంఈఓ గొప్య నాయక్

డిండి జూన్ 6( తెలంగాణ వాణి ప్రతినిధి )

డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని ఎంఈఓ ఇస్లావత్ గోప్యా నాయక్ అన్నారు. శుక్రవారం గుండ్లపల్లి మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం మెరుగైన సదుపాయాలను పాఠశాలల్లో కల్పించి నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీయూపీఎస్ హెచ్ఎం ముడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలి

### పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



జగిత్యాల: జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన మహమ్మద్ ఆరిఫ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



జగిత్యాల: జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి )

జిల్లాలోని ఈ వీ ఎం గోడౌన్ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు.జగిత్యాల జిల్లాలో గల ఈ వీ ఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ వి ఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు.ఈ ఈవీఎం గోడౌన్ సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఇతర మాదకద్రవ్యాలను సేవించడం వల్ల వ్యక్తుల ప్రాణాలకు ప్రమాదం




మెదక్/ నర్సాపూర్/ జూన్6 (తెలంగాణ వాణి ప్రతినిధి)

పొగాకు మాదకద్రవ్యాలు విక్రయాలకు పాల్పడితే విక్రయించిన వ్యక్తులపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు విరాఘవేంద్రరావు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సాపూర్ డాక్టర్ నవీన్ వైద్యులుప్రభుత్వ ఆసుపత్రి నర్సాపూర్జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. రాఘవేంద్రరావు, నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్ ఈ కార్యక్రమానికి హాజరై ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా ప్రతిజ్ఞను చేయించి, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్ మాట్లాడుతూ యువతరం పొగాకు గుట్కా పాన్ మసాలా లాంటి పదార్థాలు తీసుకుని ప్రాణాంతక వ్యాధులకు గురి కావద్దని, చెడు వ్యసనాలకు పాల్పడి ప్రాణాంతక వ్యాధులకు గురై యువతీ యువకులు వారి బంగారు భవిష్యత్తు జీవితాలను చేతులారా నాశనం చేసుకోవద్దు అన్నారు, నర్సాపూర్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ నేటి సమాజంలో యువతీ యువకులు ప్రజలు పొగాకు గుట్కా పాన్ మసాలా తినవద్దని తద్వారా ప్రాణాంతక వ్యాధులు ప్రబలి జీవితాలు నాశనం అయ్యే పరిస్థితి ఉందన్నారు, పొగాకు గుట్కా పాన్ మసాలా నిషేధిత పూరిత మాదకద్రవ్యాలను అక్రమంగా ఎవరైనా విక్రయిస్తే వారిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుని శిక్షించబడతారన్నారు, పొగాకు గుట్కా పాన్ మసాలా నిషేధిత మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై నిర్మూలించాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి,సీనియర్ న్యాయవాది ఏ.శ్రీనివాస్,జె.న్యాయవాది రవి నాయక్, ఇంద్ర క్రాంతి పథకం నర్సాపూర్ ఏపీఎం ఎం.గౌరీ శంకర్, కె.సంగమేశ్వర్, ఎన్ఆర్ఈజీఎస్ ఏ.పీ.ఓ.అంజిరెడ్డి, నర్సాపూర్ జూనియర్ సివిల్ కోర్టు తాత్కాలిక సూపర్డెంట్ రమేష్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ టైపిస్టు కం అసిస్టెంట్ టి.అంజయ్య, లీగల్ సర్వీస్ సిబ్బంది కోర్ సిబ్బంది అరుణ, స్టెనో అరుణ, జ్ఞానేశ్వర్, వనజ, మౌనిక,తేజస్విని,శ్రీనివాస్, షేక్ హాజీ పాషా,మమత,సుకన్య, శ్రీకళ పాల్గొనడం జరిగింది.

## మూడు నెలలుగా జీతాలు చెల్లించని ప్రభుత్వం

### వేతనాలు రాక సమస్యలు ఎదుర్కొంటున్న పశు వైద్య సిబ్బంది

### ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్న సిబ్బంది



జగిత్యాల, ( తెలంగాణ వాణి ప్రతినిధి):

క్షేత్ర స్థాయిలో మూగ జీవాలకు రాష్ట్ర వ్యాప్తంగా 400మంది సిబ్బంది వైద్య సేవలు అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందిన 1962 పశు సంచార వాహన సిబ్బంది కొన్ని నెలలుగా జీతాలు రాక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో గ్రామాల్లో మూగజీవాల వైద్య సేవల కోసం 1962 పశు సంచార వాహన సేవలను నియోజకవర్గా నికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తం గా 100 వాహనాలు ఏర్పాటు చేసింది, సంచార పశువైద్య వాహనాల ద్వారా పాడి రైతుల రక్షణ మూగజీవాల వైద్య సేవలతో అందరి మన్ననలు పొందింది. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న 1962 సిబ్బందికి జీతాలు సమయానికి రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు న్నారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో జీవికే యాజమాన్యమే జీతాలు చెల్లిస్తూ వస్తున్న ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో కొన్ని నెలలుగా 1962 సిబ్బందికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారు.అంబులెన్స్ లో ఆధునీకరణ మందులు లేవు, పాడైపోయిన వాహనాలు. వైద్యులు సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రత్యేకమైన బడ్జెట్ నిధులు విడుదల చేయలేదని ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్న సిబ్బంది.



## పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి

### బక్రీద్ పండగ సందర్భంగా భద్రత ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల: జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)

పర్వదిన పండగలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సూచించారు.బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ తరపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలోని మసీదులు, మార్కెట్ ప్రాంతాలు,టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసి మెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్. ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వేంపేటలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



మెట్‌పల్లి(ఆర్ సి):జూన్06

మండలంలోని వేంపేటలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి రామ్ నాయక్ వచ్చినారు.ఈసందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించినారు.అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదివితే ఉండే ప్రయోజనాలపై వివరించి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వచ్చే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్ తో పాటు విద్యా విధానాలపై వివరించి విద్యార్థుల సంఖ్య శాతాన్ని పెంచాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా సెక్టార్ విద్యాధికారి మహేష్,మండల విద్యాధికారి చంద్రశేఖర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ పల్లి శేఖర్ గౌడ్,గోరుమంతల ప్రవీణ్,మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పుల్ల చంద్రశేఖర్ గౌడ్,జాతీయ క్రీడాకారులు టి ముఖ్యం రెడ్డి,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రొ, జయశంకర్ బడిబాట కార్యక్రమం



జగిత్యాల/ బుగ్గారం: జూన్ 6 (తెలంగాణ వాణి విలేకరి )

జగిత్యాల జిల్లా బుగ్గారంమండలం శకల్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జయశంకర్ బాధిబాట లో భాగంగా మన పాఠశాల మనందరి బాధ్యత అనే కార్యక్రమం ఉపాధ్యాయులు చేపట్టి శకల్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణ నుండి ఊరిలో వాడవాడకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలంతా పాల్గొని గడపగడపకు వెళ్లి గ్రామ ములో పిల్లల తల్లిదండ్రికి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించి అనుభవం పొంది కలిగి ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన పొందే అవకాశం కల్పించుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకి ప్రభుత్వ పరంగా చదువుకు సంబంధించిన ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు పొందడమే కాకుండా ప్రభుత్వా రంగాల్లో ముందుకెళ్లే వెసులుబాటులు ఉంటాయని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శకల్ల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆశా వర్కర్లు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్రిలో ఇందిరమ్మ ఇళ్ళ పనులు ప్రారంభం



జహీరాబాద్/కోహిర్: జూన్ 06(తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి అధికారులు శుక్రవారము ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు వేసి పనులు ప్రారంభించారు.కొహీర్ మండల పరిధిలోని మద్రి గ్రామానికి చెందిన లబ్ధిదారురాలకు అధికారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పరచి నిర్మాణ విధానాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు అజీమ్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట'ను విజయవంతం చేయాలి

### -- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.



కరీంనగర్ బ్యూరో (తెలంగాణ వాణి)

బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఇన్చార్జి ఏ పీ ఓ రాము




మొగుళ్ళపల్లి జూన్ 6(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఇటీవల ఏపీవో బాధ్యతలు చేపట్టిన రాము మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల కోరికిశాల గ్రామాల లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించారు. అనంతరం మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడుతూ. కొలతల ప్రకారం పనులను చేసినట్లయితే ప్రతి ఒక కూలికి 300 రూపాయల కూలి డబ్బులు వేయడం జరుగుతుందని కావున కూలీలు సకాలంలో పనుల వద్దకు చేరుకొని కొలతల ప్రకారం పనులను చేయాలని సూచించారు. రాబోయే వారం రోజుల్లో పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. వర్షాకాలం కావడంతో వర్షాలు పడకముందే పనులను పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని కూలీలకు సూచించారు. అదేవిధంగా సిరిసిల్ల పంచాయతీ కార్యదర్శి మాలతి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి కూలీల మాస్టర్లను పరిశీలించారు. గత వారం రోజులుగా ఎండలు తీవ్రతం కావడంతో ఉపాధి హామీ కూలీలకు ఆశా వర్కర్ సుమలత ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఉపాధి హామీ కూలీలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పిడిసిల్ల పంచాయతీ కార్యదర్శి మాలతి కారోబార్ ఆశా వర్కర్ సుమలత ఫీల్డ్ అసిస్టెంట్ సరికొమ్ముల శోభారాణి. ఉపాధి హామీ కూలీలు బాబు ఐలయ్య మాదం రామచందర్ నైనాకంటి రామచంద్రారెడ్డి భాగ్య కట్ల రమేష్ తో పాటు కూలీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం.

### అదనపు జిల్లా కలెక్టర్ శ్యామలాదేవి పిలుపు



ఆదిలాబాద్, జూన్ : 06 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులను నియమించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్య బోధన చేస్తూ విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందిస్తూ రాగి జావా, మధ్యాహ్న భోజనాన్ని అన్ని పాఠశాలలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని అదనపు జిల్లా కలెక్టర్ శ్యామలా దేవి పిలుపునిచ్చారు. శుక్రవారం తలమడుగు మండలం సుంకిడి లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు కు హాజరైన ఆమె ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కూడా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు వై .రామ్ రెడ్డి, బి. గజానన్, సుకుమార్ పెట్కూలే, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, సంజీవరెడ్డి, పి.డి నాందేవ్, సత్యనారాయణ, మహేందర్ రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం 07 జూన్ 2025

# బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట పాటను ఆవిష్కరణ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా.ల**



ఆదిలాబాద్, జూన్ : 06 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2025-26 కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు మౌలిక సదుపాయాలు, డిజిటల్ క్లాస్ రూమ్స్, బోధన కృత్రిమ మేధా తరగతుల నిర్వహణ, అనుభవ అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులచే పాఠశాలలో బోధిన , తెలుగు ఇంగ్లీష్ మీడియం లో బోధన, ఆరోగ్య పాఠశాల నిర్వహణ, ఆహ్లాదమైనటువంటి పాఠశాల వాతావరణము, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఇలా అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిలుస్తున్నాయని పదవ తరగతి ఫలితాలలో ఉన్నత ఫలితాలను సాధించుకున్నామని,, ప్రభుత్వ పాఠశాల యొక్క నమోదును పెంచే విధంగా ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బడిబాట పాటను ఈ వేదిక నుండి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి ఉదయ్ రావు, ఎంపిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ , ఏపీఎం, అంగన్వాడీ సూపర్ వైసర్, మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఎస్. ఎమ్. జి. సభ్యులు పాల్గొన్నారు. బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీ నుండి జూన్ 30 వరకు గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.

# భూభారతి గ్రామసభ కార్యక్రమానికి వచ్చిన జిల్లా కలెక్టర్



మల్లాపూర్:జూన్06,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్ వో ఆర్ కొత్త చట్టం కార్యక్రమాన్ని శుక్రవారం సాతారం గ్రామంలో నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా రైతుల నుండి భూభారతికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, మల్లాపూర్ తహసిల్దార్ గుగ్గిళ్ళ రమేష్ గౌడ్. డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాజేష్ తో పాటు రెవెన్యూ సిబ్బంది భూ భారతి గ్రామసభకు వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# ప్రకాష్ శారీ రోలింగ్ పాలిషింగ్ మిషన్

**ప్రారంభించిన ఆనంద్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ధనలక్ష్మి**



హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 06(తెలంగాణ వాణి విలేఖరి )

మేజర్ న్యూస్ కొండాపూర్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్లో ఆనంద్ నగర్ కాలనీలో నూతనంగా ప్రారంభించిన కొండాపూర్ ఆనంద్ నగర్ కాలనీ ప్రశాంత్ ధనలక్ష్మి అలాగే రోలింగ్ పాలిషింగ్ నిర్వ హకులు ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ అన్నీ రకాల పాత చీరలను కొత్త చీరలాగే తయారుచేసి ఇస్తాము అలాగే డోర్అండ్ డెలివరీ సర్వీస్ మీకు అందుబాటులోఉంటుంది మాఅడ్రస్ ఆనంద్ నగర్ కాలనీ మసీదు పక్క రోడు సెకండ్ ఎడమవైపు ఫ్లాట్ నెంబర్ 129 ఫోన్ చెయ్య వలసిన నెంబర్8106685668, 9441841341 మేము మీకు ఏటైంకైనా అందుబాటులో ఉంటారు

# సీఎం సహాయనిధి అందజేత.



జహీరాబాద్/టౌన్: జూన్ 06(తెలంగాణ వాణి ప్రతినిధి)

జహీరాబాద్ ఎమ్మెల్యే కొన్నింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు మన్నాపూర్ గ్రామానికి చెందిన గుడిసె ఆకాశ్. అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద 2,00,000/-మంజూరైన ఎల్ఎసిని ఆకాశ్ కుటుంబ సభ్యులకు మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారుని కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజంలో ప్రభుత్వ పాఠశాలలు టీకా లాంటిది

**జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్య**

మానకొండూర్ ఆర్ సి జూన్ 6 (తెలంగాణ వాణి)

ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ పాశాలలు ఒక టీకా లాగా సమాజానికి రాబోయే రుగ్మతలను గుర్తించి సమాజాన్ని చక్కటి మార్గంలో నడపడానికి ప్రభుత్వ పాఠశాలలు ఉపయోగపడతాయని వాటిని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరీంనగర్ జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్నారం గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలుమాసు సుదర్శనం అధ్యక్షతన గ్రామసభ ఈ సందర్భంగా డిఇఓ శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి తోడ్పడే అంశాలు బోధిస్తారని అన్నారు. దానితో విద్యార్థులు ఎదుగుతున్న సమయంలో ఎదురయ్యే రకరకాల ఒత్తిడిలను తట్టుకునే శక్తి కలిగి ఉంటారని ప్రస్తుతం మన%శీ% చూస్తున్న యువతీ యువకులు చిన్నచిన్న కారణాలకు ఆత్మహత్య చేసుకుంటున్నారని వీటన్నిటిని నివారించాలంటే ప్రభుత్వ పాఠశాలలో బలపేతం చేయాలని తెలియజేశారు. పోషకులు ప్రైవేటు పాఠశాలకు పంపినప్పుడు తీసుకున్న జాగ్రత్తలలో కనీసం సగం జాగ్రత్తలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నప్పుడు తీసుకున్నట్లయితే పిల్లలు చక్కటి అభ్యసనాన్ని అందుకోగలరని అదే విధంగా మన పాఠశాలలో మన పిల్లలకు విద్యను అందిస్తున్న ఉపాధ్యాయుల గురించి పోషకులకు, విద్యార్థుల తల్లిదండ్రుల గురించి ఉపాధ్యాయులకు తెలిసి ఉండాలని అప్పుడే విద్యార్థుల అభ్యసనం ప్రవర్తన సరైన మార్గంలో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం పాఠశాలలు కల్పిస్తున్న వివిధ సౌకర్యాలను కూడా సవివరంగా తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తే పోషకులు నామోషీగా ఫీల్ అవుతున్నారని ఇట్లాంటి నామోషి ఉండకూడదని ఇక్కడున్న ప్రభుత్వ అధికారులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఈ స్థాయికి చేరుకున్న వారని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. మధ్యలో రకరకాల కారణాలవల్ల చదువు మానివేసిన పిల్లలకు ప్రభుత్వం ఉల్లాస్ మరియు ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకునే అవకాశాన్ని కల్పిస్తుందని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. పాఠశాల లో జరుగుతున్న అంశాలను పేరెంట్స్ ఉపాధ్యాయుల పనితీరును తెలుసుకోవచ్చని రోజుకు ఒక పేరెంటు పాఠశాలలో ఉండి పాఠశాల కార్యక్రమాన్ని కూడా పరిశీలించుకోవచ్చునని పాఠశాల విద్యార్థులసంఖ్య పెంచి బలోపేతం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదనా చారి, సమగ్ర శిక్షణ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, రిటైర్డ్ పదోనోపాధ్యాయులు మండల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్,అన్నారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సులోచన ,గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పోషకులు సమ్మయ్య, సారయ్య, సి ఆర్ పి మహేందర్, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పోషకులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ బడులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం..

**టిఎస్ఎస్ సిసిడిసి**

**(ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై.నరోత్తం**



జహీరాబాద్/టౌన్: జూన్ 06(తెలంగాణ వాణి ప్రతినిధి)

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేయకుండా ఈ నెల 12 నుండి బడి బాట కార్యక్రమం చేపట్టడంలో అర్థమేం ఉన్నది ప్రయివేటు పాఠశాలల్లో నర్సరీ,ఎల్.కే.జి, యూ.కె.జి,3 సంవత్సరాలు చదివిన పిల్లలు ప్రభుత్వ బడుల్లో ఎలా చేరతారు, గతంలో మన ఊరు మన బడి పేరుతో ప్రతి పాఠశాలలో సౌకర్యాలు పెంచాలని కార్యక్రమం చేపట్టడం జరిగింది కానీ అది పూర్తి కాకుండానే అసంపూర్తిగానే మిగిలింది,ఇప్పటికే ప్రభుత్వం విద్యను పేదలకు దూరం చేస్తు ప్రయివేటు పాఠశాలల అభివృద్ధికి పరోక్షంగా కృషి చేస్తున్నట్లు అందరికి కనబడుతున్నది,ప్రభుత్వ బడుల్లో నైపుణ్యం గల టీచర్లు ఉన్నారు,ప్రయివేటు బడుల్లో నైపుణ్యం లేని టీచర్లతో బోధన చేస్తున్న ప్రయివేటు బడులపై ఎందుకు మొగ్గు చూపుతున్నారు. ప్రయివేటు యాజమాన్యం టీచర్లకు తక్కువ జీతాలు చెల్లించి వారితో వెట్టి చేయిస్తారు వారికి విద్యార్థులను కొత్తగా చేర్పించాలని టార్గెట్ లు పెట్టి వేదిస్తారు లేనిచో విధుల నుండి తొలగిస్తామని బెదిరిస్తారు,విద్యార్థుల ఫీజులను కూడా ఒక్కో పాఠశాలలో ఒక్కోరకంగా వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు విద్యార్థుల దశల వారిగా చెల్లించాల్సిన ఫీజులు సమయానికి చెల్లించనిచో వారిని మానసికంగా వేధిస్తూ పై తరగతుల విద్యార్థులను నర్సరీ,ఎల్.కె.జి,యూ.కె.జి,తరగతులలో కూర్చోబెట్టి వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు,ఈ విదంగా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం బరితెగించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ఫీజులతో అవస్థలకు గురిచేస్తున్న దీనిపై ప్రభుత్వం కాని అధికారులు కాని ఎందుకు చర్యలు చేపట్టడం లేదు ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలను నియంత్రిచి ప్రభుత్వ అజమాషీలో నడిచే విదంగా చర్యలు చేపట్టాలి ప్రతి తరగతికి ఒక నిర్ణిత ఫీజును ప్రభుత్వంమే నిర్ణయించాలి,అన్ని ఫీజులను ఒకే అకౌంట్లో జమ చేసే విదంగా మరియు అన్ని ఫిజులను ఒకే రశీదుపై ఇచ్చే విదంగా మరియు టీచర్ల విధ్యార్హతలు వారికి ఇచ్చే జీతాలను ప్రభుత్వం నమోదు చేసుకోవాలి బహిరంగ పరిచి ప్రయివేటు పాఠశాలలను కట్టడి చేయాలని డిమాండ్.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణఖేడ్: మనూర్ జూన్ 06 (తెలంగాణవాణి)

భూసమస్యల శ్వాసత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మనూర్ తహసిల్దార్ అనిత అన్నారు, మనూర్ మండల పరిధిలోని దుధ గొండ గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూ రికార్డులలో పేరు, తప్పులు భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సదస్సులో స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# ఖేడ్ లో ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా రక్తదాన శిబిరం



నారాయణఖేడ్: జూన్ 06(తెలంగాణ వాణి)

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కుమద్దతుగా నారాయణఖేడ్ లోని ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు, రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు నారాయణఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై విద్యాచరణ్ రెడ్డి అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు, వారు మాట్లాడుతూ రక్తదానంతో ఎందరో అభాగ్యులను అత్యవసర సమయాల్లో ఆదుకునే అవకాశం దక్కుతుందన్నారు.

# లందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించిన మెదక్ ఎమ్మెల్యే

ఘనపూర్ మండలం జూన్ 6: (తెలంగాణ వాణి ప్రతినిధి)

శుక్రవారం హవేలి ఘనపూర్ మండల్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 450 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముందుగా హవేలీ ఖాన్ పూర్ మండలం ముఖ్య నాయకులకు మహిళా సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు .గత ప్రభుత్వ పాలనలోప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉండేదని అన్ని పాఠశాలల్లో కూడా ఈరోజు బాత్రూంలు నిర్మించి ఉపయోగాలు తీసుకురావడం జరిగిందన్నారు ఏడుపాయల టెంపుల్ కి గత ప్రభుత్వం 100 కోట్లు ఇస్తాము 200 కోట్లు ఇస్తామని మాటలతో సరిపెట్టుకున్నదని మేము గెలిచిన14 నెలల కాలంలో ఏడుపాయల టెంపుల్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి దర్శన భాగ్యం కల్పించామన్నారు విద్యా ,వైద్యం ప్రదాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు ,ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎంపీడీవో , యాదగిరి ఇతర ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.....



రాజన్న సిరిసిల్ల,జూన్ 06 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :

సిరిసిల్ల పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ అనంత సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# రైతు కన్నీటి గాధ!




తెలంగాణ వాణి ప్రతినిధి ప్రశ్న?

నర్సాపూర్/ కౌడిపల్లి/ జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)

10రూ ల సొంత డబ్బులతో పానీపూరీ కొనుకొనితింటే ప్లేట్‌లోని నీళ్లను వదలకుండా తాగుతారు. ఐస్‌క్రీం కొంటే చివరికి మూత కూడా నాకుతారూ. కాల్చిన మాంసపు ముక్క తీసుకుంటే నలుపు (మసి)పెంకు కూడా వదలరు. అలాంటిది మనము పెళ్లిళ్లకు డిన్నర్లకు,దావత్లకు, పుట్టినరోజు లేటు నాకు తూ లకు ఇతర వేడుకలకు వెళ్లిన తర్వాత ఆహారాన్ని ఎందుకు వృధా చేస్తారు?దాని వల్ల మన హోదా ఏమైనా పెరుగుతుందా ?ఒక్కొక్క ధాన్యపు గింజ ఆహారం గా మారడానికి, అది మన కడుపులోకి రావడానికి రైతుల శ్రమ, కష్టం, డబ్బు, కూలీలా చెమట చుక్కలు ఉన్నాయనేది మనం మరవ కూడదు. మన కుటుంబాలలోనే ఒక తండ్రి, తల్లి తన జీవితమంతా ఆ ఆహారం కోసం కష్టపడి ఉండవచ్చు. ప్రపంచంలో అన్నిటికంటే బాధ"ఆకలి" ప్రతి సంవత్సరం కోట్లాదిమంది ఆహారం లేక ఆకలి చావులకు గురి అవుతున్నారు. కడుపులోకి ఎంత కావాలంటే అంత తీసుకో. ఆకలిని తీర్చుకో కానీ ఆహారం వృధా చేసి ఇతర ప్రాణుల నోటి ముద్ద దూరం చేయకుఇంట్లో అయినా బయట అయినా ఆహారాన్ని వృధా చేయడం మహా పాపం.

**దయచేసి ఆహారాన్ని వృధా చేయకండి.**

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక.....

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, జూన్ 06 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :

ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని, రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం చింతల్ టానా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కళ నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదని ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కళ సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం....

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రుద్రంగి, జూన్ 06 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్ ) :

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేయడం ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షలతో నిర్మితమవుతున్న 30 పడకల ఆసుపత్రి పనులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేయడం జరుగుతుందని,వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేయాలని ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేశారని, ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయంలో 400 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేస్తే, ప్రజా ప్రభుత్వంలో 800 కోట్లు అందజేయడం జరిగిందని అన్నారు. రుద్ర%శీ%గి మండల కేంద్రానికి 42 కోట్లతో ఏటీసి సెంటర్,200 కోట్లతో వేములవాడ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన, ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,10 సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మన ప్రాంతంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు పోతున్నామని, మన ప్రాంతంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి,ఎల్వోసి ల ద్వారా సుమారు 20 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశామని అన్నారు.

# బక్రీదఏర్పాట్లును పరిశీలించిన ఎస్పీ



సిరిసిల్ల జూన్ 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)

బక్రీద్ పండగ నేపథ్యంలో సిరిసిల్ల జిల్లా పోలీస్ భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు. సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి నగర్ లో గల ఈద్గా ని ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు,సిబ్బందికి సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ..బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బందితో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



జహీరాబాద్/టౌన్: జూన్06(తెలంగాణ వాణి ప్రతినిధి)

పిరమిల్ కంపెనీ సహకారంతో.. సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన 93-సిసి కెమెరాలను శుక్రవారం రోజు జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ సిసి కెమెరాలు ఆధునిక సాంకేతికతను కలిగి, రాత్రి సమయంలో సైతం చూడకగలిగే విధంగా నైట్ విజన్ కలిగి ఉంటాయని, ఈ కెమెరాలను పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో రైల్వే స్టేషన్, బస్ స్టేషన్స్, పట్టణంలోకి ఎంట్రీ, ఎగ్జిట్ లలో ఏర్పాటు చేయడం జరిగిందిని ఇవన్నీ కూడా జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ కు అనుసందానం చేయబడి ఉంటాయని అన్నారు. ముఖ్యంగా జహీరాబాద్ జిల్లా, రాష్ట్ర సరిహద్దు కావడంలో వివిధ రకాల ఆస్థి సంభందిత నేరాలు, ఇతర రాష్ట్రాల నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయి, పిడియస్ రైస్ వంటి ఇతరములు అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉందని, సిసి కెమెరాల ఆధారంగా వీటిని అధిగమించడంతో పాటు, జరిగిన నేరాలను పరిశోధిండంలో ఈ సిసి కెమెరాల ప్రాధాన్యత చాలా కీలకం అని అన్నారు. జిల్లా ప్రజలు సిసి కెమెరాల ప్రాధాన్యతను గుర్తించి, అవగాహన కలిగి స్వచ్చంధంగా మీ, మీ గ్రామాలలో, పట్టణాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు.



## ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి.

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.**

**-వామపక్ష అఖిలపక్ష పార్టీలు,**

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా-**

జోగులాంబ గద్వాల:జాన్06 (తెలంగాణ వాణి స్టేట్ కోఆర్డినేటర్)

మధ్యభారతంలోని హింస ను విడనాడి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరుపాలని,ఆపరేషన్ కగార్ ను ఆపెవరకు పోరాడుతామని,బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర అఖిల పక్ష పార్టీల కమిటీలు పిలునిచ్చాయి. వివిధ వామపక్ష, అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పాత బస్టాండ్ సమీపంలో నిరసన తెలియజేస్తూ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యభారతంలోని మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలనీ మరియు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యభారతంలోని కర్రె గుట్ట అడవులు ఆదివాసులు,గిరిజనులు నివసించే ప్రదేశం అని అడవులలో ఉన్న సంపాదన దోచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యుద్ధమే ఆపరేషన్ కగార్ అని అన్నారు.ఈ మధ్య భారతంలోని కర్రె గుట్టలలోనీ ఆదివాసులను చంపాలనే ఉద్దేశంతో నరేంద్ర మోడీ వారికి మావోయిస్టులు అనే పేరు పెట్టి వారిని అక్కడ నుంచి తరిమికొట్టి అక్కడి అడవులల్లో ఉన్న ఖనిజ సంపదను దోచుకొని తన కార్పొరేట్ కంపెనీ మిత్రులయిన ఆదాని అంబానీలకు దోచు పెట్టాలని ఉద్దేశంతో అమాయక ప్రజలను చంపడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలతో చేయి కలిపి ఆమాయకమైన ఆదివాసీలను మావోయిస్టులతో పాటు కాల్చి చంపడంపై మండిపడ్డారు.వెంటనే ఆపరేషన్ కగార్ ను ఆపి, మావోయిస్టులు కోరినట్లు వారితో శాంతి చర్చలు జరపాలని వామపక్ష, అఖిలపక్ష ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ, సిపిఎం బిఆర్ఎస్ కాంగ్రెస్ ఎం ఎల్ న్యు డెమోక్రసీ పార్టీ బి ఆర్ ఎస్ వి రైతాంగ సమితి టిసిఎంఎల్.సి ఏ.ఐ.కె.ఎస్ రైతు సంఘం,ఏ ఐ టి యూ ఎ. ఐ.ఎస్.ఫ్,రిక్షా కార్మికులు, హమాలీ సంఘాల నాయకులు,నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ఆంజనేయులు వెంకటస్వామి కుర్వ పల్లయ్య,జి గోపాల్ గోపాలరావు,సుభన్ ఫయాజ్,కార్తీక్ బి.ఆర్.ఎస్ వాల్మీకి సీపీఐ ఆశన్న ఏఐటీయూసీ నాయకులు రంగన్న, సిఐటియు నాయకుడు నరసింహులు ఏ.ఐఎస్ ఫ్ ప్రవీణ్ ధర్మాన తిమ్మప్ప మస్తాన్ చిన్న రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్.

**మావోయిస్టు కీలక నేత అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి.**



హైదరాబాద్:జూన్06 (తెలంగాణ వాణి స్టేట్ కోఆర్డినేటర్)

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగినట్లు తెలుస్తుంది కాగా ఈ ఘటనాస్థలంలో ఏకే-47 తో పాటు పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.అడెల్లు అలియాస్ భాస్కర్‌పై రూ.25 లక్షలకు పైగా రివార్డు ఉంది.ఉద్యమ జీవితంలో వీరి ప్రస్థానం ఆదిలాబాద్ జిల్లా నుండి మొదలై జిల్లాలో దళ కమాండర్ స్థాయి నుండి జిల్లా కమిటీ సభ్యుడిగా ఎదిగి ఉద్యమ నిర్మాణంలో భాగంగా దండకారణ్యంలో జనతా సర్కార్ లో రాష్ట్ర,కేంద్ర కమిటి హోదాలో పనిచేశాడు.కాగా ఇటీవల డీ. కె లో జరిగిన ఎన్ కౌంటర్ వీరి సహచరి లింగవ్వ అలియాస్ అనితక్క కూడ మృతి చెందారు.

## రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదన్న మెదక్ జిల్లా ఎస్పీ

మెదక్ జిల్లా జూన్ 6: (తెలంగాణ వాణి ప్రతినిధి)

మెదక్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ రోజు జిల్లా పోలీసు కార్యలయం లో జిల్లా ఎస్పీ డి. వి.శ్రీనివాస రావు మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ తెలిపారు

## రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు

ధర్మారం: జూన్ 06(తెలంగాణ వాణి విలేకరి)

మండలంలోని రామయ్యపల్లి బంజేనపల్లి తండాల లో శుక్రవారం మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్య పల్లెలో 38 దరఖాస్తులు, బంజేరుపల్లి తండాలో 51 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసిల్దార్ ఉదయ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వరలక్ష్మి, నవీన్ రావ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడిని పరమార్శించిన బివిప్



ధర్మారం: జూన్ 06 (తెలంగాణ వాణి విలేకరి)ల

ధర్మారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహంకాళి ప్రతాప్ గత కొద్దిరోజులుగా పంక్రి టైటిస్ వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శుక్రవారం ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాస్పిటల్ కి వెళ్లి బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట ఏఎంసీ డైరెక్టర్ కాంపల్లి రాజేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, నాయకులు దేవి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం



నర్సాపూర్/ కౌడిపల్లి / జూన్6 (తెలంగాణ వాణి ప్రతినిధి)

భుజరంపేట గ్రామపంచాయతీ ఆవరణలో నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపాలని, ఆరో తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం జరుగుతుందని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ ఉపాధ్యాయులు మహేష్ ప్రసాద్ రావు వేణుగోపాల్ మమత మరియు గ్రామ నాయకులు లింగం, మధు, గ్రామ యువకులు, విద్యార్థులు తల్లిదండ్రుల మరియు హై స్కూల్ హెచ్ఎం రమాకాంత్ లతీఫ్ సార్ మైపాల్ ఉపాధ్యాయ బృందం మాజీ సర్పంచ్ శ్యాంసుందర్రావు మాజీ ఎంపీటీసీ నైకోటి లింగం మాజీ ఉపసర్పంచ్ తొగరి సాయిలు సెక్రటరీ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

**పేదలున్న చోటే జి౦3 పద్దతిలో ఇండ్ల నిర్మాణం**

**గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ జూన్ 06 (తెలంగాణ వాణి)

పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాలలో ఒక కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %శ్రీ% పట్టణాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. హైదరాబాద్ కు దూరంగా గతంలో 42 వేల ఇండ్లను నిర్మించగా సుమారు 19 వేల మంది మాత్రమే అక్కడికి వెళ్లారు. ఇటీవల క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన జరుపగా కేవలం 13 వేల మంది మాత్రమే ఆ నివాసాలలో ఉంటున్నట్లు తేలిందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పట్టణ ప్రాంతాలలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలోని మురికి వాడల్లో పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తొలివిడతలో హైదరాబాద్‌లో 16 మురికివాడలను గుర్తించామని. అలాగే వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ కరీంనగర్ తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఏండ్ల తరబడి నిలువ నీడలేక, తలదాచుకోవడానికి గూడు లేని చెంచులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు నాలుగు ఐటిడిఏ పరిధిలోగల చెంచు, కొలం, తోటి, కొండరెడ్లకు 13,266 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని అలాగే రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాలకు ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేశామని దీనితో కలిపి గిరిజనులకు ఇంతవరకు 22,016 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఇండ్లకు తక్షణమే లబ్దిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల నిర్మాణం జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని , దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు..

## ఎగ్లాస్పూర్ గ్రామం ప్రకృతి వ్యవసాయ కేంద్రంగా ఎంపిక.

**అంతర్గాం మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్.**




రామగుండం : జూన్,6 (తెలంగాణ వాణి విలేకరి)

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండ లోని ఎగ్లాస్పూర్ గ్రామం ప్రకృతి వ్యవసాయం కేంద్రంగా ఎంపిక రావడం జరిగింది.ఈ పథకంలో సేంద్రియ ఎరువులు వాడకం పెంచి రసాయన ఎరువులు తగ్గించడం నేల ఆరోగ్యం కాపాడటం ముఖ్య ఉద్దేశం పశుసంపద కలిగి ఉన్న రైతులు పచ్చి రొట్టె ఎరువులు వేసే రైతులు ఇతర ఆసక్తిగల రైతులు ఏఈఓ రమేష్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి అదేవిధంగా పొలంలోని మట్టిని మట్టి పరీక్షల కొరకు గ్రామ పంచాయతీలో ఇవ్వాలని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని. ఈ కార్యక్రమంలో ఏవో సతీష్ కుమార్, ఏఈఓ రమేష్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎస్ స్కాలర్షిప టెస్టులో కొత్తూరు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి



ధర్మారం: జూన్ 06 (తెలంగాణ వాణి విలేఖరి)

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నేరువట్ల చేతన్ స్కాలర్షిప్ టెస్టులో సత్తా చాటి 2024-25 విద్యా సంవత్సరానికి ఎం ఎం ఎస్ కు ఎంపికయ్యాడు. దీంతో ఈ విద్యార్థికి ప్రతి ఏడాది రూపాయలు 12 వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ అందించనుంది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థి చేతన్ ను హెచ్ఎం కే సత్యం, ప్రైమరీ హెచ్ఎం మధు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## అంతర్గాం మండల కేంద్రంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

రామగుండం :జూన్,6 (తెలంగాణ వాణి విలేకరి )

బీజేపీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి సూచనల తో రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆదేశాలతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్బంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరంతర కార్యక్రమాల నిర్వహణ కు శ్రీకారం చుట్టింది.అందులో భాగంగా బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుభాష్ మాట్లాడుతూనరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వం లో భారతదేశం ప్రపంచం లో 4 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించింది.వికసిత్ భారత లక్ష్యం సాకర దిశగా, ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగుతు, ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్బంగా యావత్ దేశం ప్రధాని కి అభినందనలు ఆపరేషన్ సింధూరం పేరు తో ప్రపంచ దేశాలకు మన బలమేంటో చూపించి, ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేసి నూతన ఒరవడి సృష్టించింది అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బాలసాని సత్యం, అలకుంట మల్లేష్, కొల్లూరి లక్ష్మణ్, ఆకుల హరీష్, మాడ ప్రభాకర్ రెడ్డి, మీడివేల్లి అంజి, మీడివెల్లి శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గున్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు**

కోరుట్ల జూన్6 (ఆర్.సి తెలంగాణ వాణి)

రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో శుక్రవారం రోజున ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామ ప్రముఖులు,అంగన్వాడి టీచర్,గ్రామ విద్యా వాలంట్రీలు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరు గ్రామంలోని ఇంటింటా తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమంలో వివరించారు.గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి సుముఖంగా ఉన్నట్లు పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

## కేంద్రం మిషన్ శక్తి పతకం పై అవగాహన

పాలకుర్తి : జూన్, 6 (తెలంగాణ వాణి విలేకరి)

పెద్దపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ, వికలాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో రాగినేడు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ బడిబాట కార్యక్రమంలో కి వచ్చిన గ్రామ సభ్యులకు, ప్రజలకు ,అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అవగాహన సదస్సు బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే ‘బేటీ బచావో.. బేటీ పడావో’ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు.

మహిళలపై,పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాల కోసం పని చేసే సఖి (181) సెంటర్ సేవలు, వివాహ నమోదు చట్టం, సమానత్వం టోల్ ఫ్రీ నెంబర్స్, మాదకద్రవ్యాలు మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, బ్యాంకు సేవింగ్స్ , డిపాజిట్స్,మొదలైన ఆర్థిక అంశాలను అవగాహన చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్ర బృందం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత,ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య, నాశముక్తి భారత్ అభియాన్ శ్యామల, పంచాయతీ సెక్రటరీ సంతోష్ రెడ్డి , నోడల్ ఆఫీసర్ ఆగయ్య,పంచాయతీ సెక్రటరీ సంతోష్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సతీష్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 8వ తేదీన కోడెల పంపిణీ....

**- వేములవాడ తిప్పాపూర్**

**గోశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

వేములవాడ,జూన్ 06 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్ ) :

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం తిప్పాపూర్‌లోని గోశాలలో ఈ నెల 8వ తేదీ ఆదివారం రోజున అర్హులైన రైతులకు కోడెలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు.శుక్రవారం రోజున వేములవాడ తిప్పాపూర్ గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ అనారోగ్యంతో ఉన్న జీవాలకు అందిస్తున్న చికిత్స, గోశాల నిర్వహణపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.గోశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్, అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స గురించి పశు వైద్యులను అడిగి తెలుసుకున్నారు.గాయాలపాలైన చిన్న కోడెలకు మెరుగైన వైద్యం అందిస్తూ, రక్తస్రావాన్ని శుభ్రం చేసి, అయోడిన్ వంటి మందులను క్రమం తప్పకుండా వాడాలని ఆదేశించారు. గోశాల ఆవరణలోని పాడైన, నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డిని వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు.

**క్రిటికల్ కండిషన్ లో ఐదు కోడెలు...**

గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెలలో ఐదు జీవాల పరిస్థితి విషమంగా ఉందని పశు వైద్యాధికారులు కలెక్టర్‌కు వివరించారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు....

బోయినిపల్లి, జూన్ 06 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్ ) :

చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 44వ జన్మదినన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం తడగొండ సాయిబాబా ఆలయంలో సత్యం పేరు మీద ప్రత్యేక పూజ నిర్వహించి,అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,తడగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు 23 గ్రామాలకు సంబంధించిన గ్రామ శాఖ నాయకులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూరల్ ఎస్సై అంజయ్యకు యూత్ కాంగ్రెస్ శ్రేణుల శుభాకాంక్షలు

వేములవాడ, జూన్ 06 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఇటీవలే నూతన ఎస్సైగా నియమితులైన అంజయ్యను యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ అంజయ్యను ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ,ప్రజల సేవే పోలీస్ ల యొక్క అసలైన లక్ష్యం అని శాంతి భద్రతల పరిరక్షణలో అంజయ్య న్యాయపరంగా, ప్రజల మద్దతుతో ఆయన నేతృత్వంలో శాంతియుత వాతావరణం మరింత బలోపేతం అవుతుంది,అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగ మురళి, వేములవాడ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, రూరల్ మండల యువ నాయకులు సందేల శశికుమార్, షేక్ ఇర్ఫాన్, చింతకింది అనిల్ తదితరులు పాల్గొన్నారు.బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అంజయ్య మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నా కర్తవ్యం అని న్యాయ పరమైన విధానాలతో శాంతిని పరిరక్షించేందుకు యత్నిస్తానని తెలిపారు. స్థానిక ప్రజలతో సమన్వయం కలిగి పని చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు వెనువెంటనే పరిష్కరించాలి

**అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత**

జగిత్యాల: జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత ఆదేశించారు.శుక్రవారం మల్యాల మండలం మానాల గ్రామంలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు.మానాల గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను అడిషనల్ కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ 11ఏళ్ల పాలనకు వేములవాడ లో బీజేపీ నేతల విజయోత్సవ సభ

వేములవాడ,జూన్ 06

(తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :

వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల విజయవంతమైన పాలనను పురస్కరించుకుని స్థానిక పద్మశాలి సంఘ భవనంలో శుక్రవారం రోజున ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్త సత్తయ్య మాట్లాడుతూ,ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం ఎన్నో రంగాల్లో దారితీసేలా అభివృద్ధి చెందిందని, 11 ఏళ్లలో దేశాన్ని గర్వపడే స్థాయికి తీసుకెళ్లారని అన్నారు.పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, అయోధ్య రామమందిర నిర్మాణం, పేదలకు ఇండ్లు, రేషన్ బియ్యం వంటి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా మోదీ దేశంలోని పేదల కళలు నెరవేర్చారని,ప్రతి బీజేపీ కార్యకర్త ఒక చెట్టు నాటి, దాన్ని సంరక్షించాల్సిన అవసరం ఉందని, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకి వివరిస్తూ అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పార్టీ నేతలు చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, మహంకాళి శ్రీను, కట్కం శ్రీనివాస్, బిల్ల కృష్ణహరి, గుడిసె మనోజ్, జవ్వాజి రాజశేఖర్, కొన్నాల రఘుపతి, నేరెళ్ల సాయి, నామాల శేఖర్, సగ్గు రాహుల్, చిలువేరి బాబు, బుర్ర మనీష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/63127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం 07 జూన్ 2025

## నకిలీ విత్తనాలు బాల్య వివాహాలు అక్రమ ఇసుక మీద అవగాహన సదస్సు

**దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక**



డిండి జూన్ 6( తెలంగాణ వాణి ప్రతినిధి )

డిండి మండలంలోని దాసరి నెమలిపుర్ గ్రామంలో నకిలీ విత్తనాలు, బాల్య వివాహాలు, అక్రమ ఇసుక మీద దేవరకొండ ఏ.ఎస్.పి మౌనిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి విషయాలు గురించి మాట్లాడుతూ ఇసుకను అనుమతి లేకుండా ట్రాక్టర్ ద్వారా గాని, ఎడ్లబండ్ల ద్వారా గాని తరలించడం నేరం అలా చేసినచో వారిపై బండ్లపై కేసులు నమోదు చేసి బండ్లను సీజ్ చేసి కోర్టు లో డిపాజిట్ చేయడం జరుగుతుందని పాత కేసులను బైండోవర్ చేస్తామని అలాగే నకిలీ విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తగా వహించాలని గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలను మాత్రమే లైసెన్స్ షాప్ ద్వారానే కొనుగోలు చేయాలి. అలాగే బాల్య వివాహాల గురించి మాట్లాడుతూ అమ్మాయి వయసు 18 సంవత్సరాలు, అబ్బాయి వయసు 21 సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు వివాహాలు చేయకూడదని తెలియజేశారు. ఈ సదస్సులో డిండి సీఐ సురేష్, డిండి ఎస్ఐ రాజు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపినఎంపీ వద్దిరాజు



ఖమ్మం జూన్ 06 (తెలంగాణ వాణి)

బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని, ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు, నేడు, ఏనాడైనా ఆచరణీయం, అనుసరణీయం అని... ప్రేమ, శాంతి, సహనం, దయ, కరుణ, సత్యం గురించి ఉద్బోదించారని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని, మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనా స్థలాల మరమ్మతులు, ఆధునీకరణకునిధులు అందించారని,పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు .ముస్లిం మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు. ఈ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన నల్లగొండ జిల్లా కలెక్టర్



గుడిపల్లి జూన్ 6( తెలంగాణ వాణి ప్రతినిధి )

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఈలా త్రిపాఠి సూచించారు. గుడిపల్లి మండలం కేశినంపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యమైన సామాగ్రి ని ఉపయోగించాలని ఇంకా నిర్మాణం ప్రారంభించని వాళ్లు కూడా త్వరలో ప్రారంభించాలని సూచించారు.అనంతరం గణిపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సుకు హాజరయ్యారు. దరఖాస్తులను పరిశీలించి, భూ సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణారెడ్డి, హౌసింగ్ పిడి డి ఈ, ఏఈ, ఎమ్మార్వో మధుహాసిని, ఎంపీడీఓ పద్మ, కార్యదర్శి శ్రీకాంత్, రామచంద్రు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల బండ్లపై ఉరేగింపుగా మంత్రులు తుమ్మల, పొన్నం

హుస్నాబాద్, జూన్ 06తెలంగాణ వాణి రూరల్ ప్రతినిది

ఈ సంవత్సరం లో పంటలు వేయకముందే అతి త్వరలో రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మూడు రోజులపాటు జరగనున్న రైతు మహోత్సవ కార్యక్రమాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు, కార్యక్రమం ప్రారంబానికి ముందు ఎడ్లబండ్లపై ఊరేగింపుగా చేరుకున్న మంత్రులకు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో ఏర్పాటుచేసిన 150 కి పైగా స్టాల్ లను మంత్రులు పరిశీలించారు. స్టాల్ లలో ఆయిల్ ఫామ్, ప్రకృతి సిద్ధంగా పండించిన కూరగాయలు, ఉద్యానవన, పట్టు పరిశ్రమకు సంబంధించిన %ళ7:43 జూఎ, 6/6/2025ఠ% ం91 99489 96915: వాటిని పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు రైతుల అనుభవాలను రైతులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కావస్తున్న సందర్భంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేయడానికి రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మూడు రోజులు జరుగుతున్న కిసాన్ మేళా కు రావాలని పేరు పేరున రైతులను కోరారు. రైతు మహోత్సవంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించి ఇక్కడున్న నూతన వ్యవసాయ విధానాలను,పంటలను పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న నియోజకవర్గల్లో గ్రామీణ ప్రాంతంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ రైతు మహోత్సవం ద్వారా హుస్నాబాద్ రైతాంగం తెలంగాణ రైతాంగానికి మార్గదర్శకంగా మారాలని ఆకాంక్షించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, యాంత్రీకరణ, సేంద్రీయ పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించడం కోసం రైతు



మహోత్సవ రాష్ట్రవ్యాప్తంగా రైతు మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

గతంలో కంటే రైతులు నేడు యూరియా, పురుగుల మందులు ఎక్కువ వాడుతున్నరన్నారు. మందులు ఎక్కువ వాడడం వల్ల ఇతర దేశాల్లో మన పంటలు కొనడం లేదన్నారు. దీంతో రైతులకు ఏం కావాలో తెలుసుకోవాలని వ్యవసాయ శాస్రవేత్తలు గ్రామాలకు వస్తున్నారన్నారు. హార్టికల్చర్, కూరగాయల సాగు మన రాష్ట్రంలో తక్కువ ఉన్నాయన్నారు. మన రాష్ట్ర రైతులు మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాలకు కూరగాయలు ఉత్పత్తి చేసేలా ఎదగాలన్నారు. వ్యవసాయ విద్యాలయం సహకారంతో రైతులకు విత్తలను పంపిణీ చేస్తున్నామని, హుస్నాబాద్ లో స్థలం కేటాయిస్తే ఆయిల్ ఫామ్ గొడవున్, రిఫైన్డ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకమని, అంతర్ పంటగా కూరగాయలను సాగు చేయాలన్నారు. కేంద్రం యూరియా, డీఏపీ సరిపడ ఇవ్వడం లేదనీ, త్వరగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నమన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఆనవసర విమర్శలు మానుకోవాలని, ఎరువులు సకాలంలో ఇవ్వలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. మునుగకు పెద్ద డిమాండ్ ఉందనీ, ఫామ్ ఆయిల్ పంటలో అంతర్ పంటగా వేసుకుంటే లాభదాయకంగా ఉంటుందన్నారు. హార్టికల్చర్ పెంచుకుంటే సకాలంలో వర్షాలు వస్తాయని, మూడు రోజులు రైతులు వారికి ఉన్న అనుభవాలను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో ఈ వేదికలో చర్చించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, గ్రంధాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య. అన్ని మండలాల ముఖ్య నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం

**- మండల్ లీగల్ సర్వీస్ కమిటీ:-**



మెదక్/ నర్సాపూర్/ జూన్6(తెలంగాణ వాణి ప్రతినిధి)

మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంకోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తిఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జి కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది,అనంతరం న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే పుట్టినరోజు కార్యక్రమాలకు శుభ కార్యక్రమాలకు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ పచ్చటి ప్రకృతిని ఏర్పాటు చేసుకుని చెట్ల నుండి వచ్చే ఆక్సిజన్ ప్రాణవాయువుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించుటకు మొక్కలు చెట్లు దోహదపడతాయన్నారు, ప్రతి ఒక్కరూ విద్యార్థిని విద్యార్థులు యువతి యువకులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించుకుంటూ పచ్చటి చెట్లను పరిరక్షించుకోవాలని అన్నారు,నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కలు నాటి యావత్ మానవాళికి ఆక్సిజన్ ప్రసాదించుటకు ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించుటకు అధిక సంఖ్యలో యువతీ యువకులు మొక్కలు నాటాలన్నారు, పచ్చటి అడవుల పరిరక్షణలో ప్రజలందరూ కంకణ బద్ధులై ఆరోగ్యంవంతమైన జీవితాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం. హేమలత, అసపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తో పాటు నర్సాపూర్ ఏ.ఎస్.ఐ. ముజీబ్ హైమద్, సీనియర్ న్యాయవాది ఎండి ఇక్బాల్ అలీ జాఫర్, లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ, జాత్రోత్ రవి నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, ఏ. వెంకటేష్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, ఎక్సైజ్ కానిస్టేబుల్ చామంతి అనిల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చౌటుప్పల్, జూన్ 6 (తెలంగాణ వాణి విలేకరి)

చౌటుప్పల్ మండలం మరియు మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 38 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు 40 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం లక్కారంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ తాహశీల్దార్ మీరాబాయి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజ్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలలోనే రైతుల ఖాతాల్లోకి రూ. 2 వేలు:!

హనుమకొండ జూన్ 6 (తెలంగాణ వాణి టౌన్)

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఏటా 3 విడతల్లో రూ.6000 రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 19 విడతల్లో అకౌంట్లో డబ్బులు జమ చేయగా.. ఇప్పుడు 20వ విడత డబ్బులను ఈ నెలలోనే జమ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి తొలి విడత రూ.2 వేలను ఫిబ్రవరిలో జమ చేయగా.. రెండో విడత నగదును ఈ నెల మూడోవారంలో జమ చేయనున్నట్లు సమాచారం.కిసాన్ నిధి అందాలంటే అర్హులైన రైతులు ఈ-కేవైసీచేసుకోవాలి.??

## ఆపరేషన్ కగార్

## శాంతి చర్చలు సదస్సు విఫలం:!

**హనుమకొండ ఏసిపి ఆధ్వర్యంలో సమావేశ హాలుకు తాళం.!**

**పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకుడు రమేష్ చందర్.!**




హనుమకొండ జూన్ 6 (తెలంగాణ వాణి టౌన్)

కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో "ఆపరేషన్ కగార్ – మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు"అనే అంశంపై జరుగు సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఖండిస్తుంది. కాకతీయ యూనివర్సిటీ నందు %ాణాఖ% ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ అధ్యక్షతన జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ముఖ్య అతిథిగా వివిధ ప్రజాసంఘాల మరియు విద్యార్థి సంఘాల సమన్వయంతో "ఆపరేషన్ కగార్ శాంతి చర్చలు" పై జరుగు రౌండ్ టేబుల్ సమావేశాన్ని హనుమకొండ ఏసీపీ ,కాకతీయ యూనివర్సిటీ సిఐ ,హనుమకొండ సిఐ ఆధ్వర్యంలో అడ్డుకోవడం, సమావేశం హాలుకు తాళం వేయడాన్ని పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఖండిస్తుంది. ఇది భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19 కి వ్యతిరేకం ప్రతి వ్యక్తికి, సంఘానికి భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుంది .కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో 2023 జనవరి నుండి నేటి వరకు దాదాపుగా 580 మంది ఆదివాసీలను మరియు మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను హత్య చేయడం వాటిని ఎన్ కౌంటర్ గా చిత్రీకరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ డిపార్ట్మెంట్ హాల్లో శాంతి చర్చలు రౌండ్ టేబుల్ సమావేశ ఉద్దేశం కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి మోడీ ప్రజలు ఏమి కోరుకుంటున్నారు అనే విషయం తెలవడానికి సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాం. పౌరహక్కుల నాయకులు ఎందుకు ఈ సమావేశాన్ని అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తే ఈ సమావేశానికి పర్మిషన్ లేదు పైనుంచి మాకు ఆర్డర్స్ ఉన్నాయి కాబట్టి తాళం వేస్తున్నామని వేశారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు దగ్గర విద్యార్థులు నాయకులు నిరసన పౌర హక్కుల రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం సభను సమావేశాలను అడ్డుకుంటుంటే నీటి ముఖ్యమంత్రి పౌర హక్కులను కాపాడాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అణచివేతనే కొనసాగిస్తే చరిత్రను రుచి చూడక తప్పదు ప్రజా పాలన అంటే సభ స్వాతంత్రాలను అడ్డుకోవడం ఏనా? ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేయాలన్నారు. వరంగల్ జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆపరేషన్ కగార్ ఆపివేయాలని శాంతి చర్చలు జరపాలని బోళ్ళ జయంత్ పాణి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.??

## శ్రీ సుస్మిత డెంటల్, ఫేషియల్ ట్రామా సెంటర్ ను ప్రారంభించిన ఎంఎల్ఏ

హనుమకొండ

జూన్ 06 (తెలంగాణవాణి ప్రతినిధి)



హనుమకొండ లోని విజయ టాకీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సుస్మిత డెంటల్ ఫేషియల్ ట్రామా సెంటర్ ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్ మాడిశెట్టి సుస్మిత, డాక్టర్ తోట నాగరాజు దంపతులు తమ వైద్య విద్యను ప్రజాసేవకు అంకితం చేయాలని సంకల్పించడమే అభినందనీయం అని, వైద్యం వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న భావన అభినందనీయం అని పేర్కొన్నారు. క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఇవి శ్రీనివాసరావు,బత్తిని శ్రీనివాసరావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న కాంగ్రెస్ నేతలు చీకటి ఆనంద్ గోదాసి.చిన్న, గోదాసి వీరేశం, మాడిశెట్టి రవి రాజకుమార్, పోలబోయిన భరత్,కొప్పుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా పథకం అమలులో దేశానికే సింగరేణి ఆదర్శం

**సీఎండీ ఎన్.బలరామ్**




కొత్తగూడెం సింగరేణి, తెలంగాణ వాణి)

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈ రోజు దేశానికే ఆదర్శప్రాయం అయిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ .బలరామ్ పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన మణుగూరుకు చెందిన ఈపీ ఆపరేటర్ మూల్ చంద్ విశ్వకర్మ సతీమణి హరిదేవి విశ్వకర్మకి శుక్రవారం కొత్తగూడెం హెడ్డాఫీసులో కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. సందర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశం ఇచ్చారు. మణుగూరులో ప్రమాదంలో మృతి చెందిన మూల్ చంద్ విశ్వకర్మకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పోరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి కోటి రూపాయల బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు. సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ ప్రమాద బీమా పథకాన్ని అసోం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమలులోకి తీసుకువచ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ, సింగరేణి ముందడుగే కారణమన్నారు.ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని, అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగి మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకు వారితో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామన్నారు. కొత్తగూడెంలో మృతుడి కుటుంబీకులకు డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు పర్సనల్ కే వెంకటేశ్వర్లు, ఎస్.బి.ఐ. డీజీఎం సత్యనారాయణ కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును హరిదేవి విశ్వకర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు , జీఎం(ఆర్సీ) కుమారి నికోలస్, జీఎం (వెల్ఫేర్) జి.వి.కిరణ్ కుమార్, హెచ్ వో డీ (ఈఈ సెల్) ఏ.జె.ఎం.మురళీధర్, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం నాయకులు ఎస్వీ రమణ మూర్తి, ఎస్.పీతాంబరరావు, సునీల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు, కేసులతో పోరాటాలను ఆపలేరు

**18 మందిపై కేసు నమోదు చేసిన 1టౌన్ పోలీసులు**

**జూలై 24కు వాయిదా వేసిన న్యాయస్థానం**



కొత్తగూడెం సింగరేణి , జూన్ 06 ( తెలంగాణ వాణి)

సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, సింగరేణి ప్రాంతంలో ఉన్న కోల్ బ్లాకులను తెలంగాణ రాష్ట్ర మనుగడకై సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ జరిగిన సమ్మెలో పాల్గొన్న సింగరేణిలో ని జాతీయ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, బిఎంఎస్, సీఐటీయూ, టీబిజికేయస్, ఇఫ్టు సంఘాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 2020లో కోవిడ్ సమయంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ముందర ధర్నా చేపట్టిన సందర్భంలో కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ వారు కోవిడ్ రూల్స్ ని వ్యతిరేకించారని 18 మంది జేఏసీ నాయకులు మరియు వారి కార్యకర్తల మీద కేసు నమోదు చేయడం జరిగింది. 1టౌన్ పోలీస్ వారు గత నెలలో ఈ 18 మందికి సమన్లు పంపి గతనెల 29 న కోర్టుకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వీరు లాయర్ ద్వారా మెమోను కోర్టు కు అందించగా కోర్టు పిలుపుపై ఈ రోజు ఈనెల 6వ తేదీన జేఏసీ నాయకులు కోర్టు వాయిదాకు హాజరు అయ్యారు. మరల ఈ కేసును గౌరవ కోర్టు తదుపరి వాయిదా జూలై24 కు వేయడం జరిగింది. బొగ్గురంగ పరిశ్రమలో కార్మికుల నిరంతర హక్కులకై, బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించకుండా పోరాటాలు చేస్తున్న జేఏసీ నాయకుల మీద ప్రభుత్వం కేసులు బనాయించి ఇబ్బదులకు గురి చేస్తుందని సదురు జాతీయ కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సింగరేణి యజమాని విధానాలను జేఏసీ నాయకులు ఖండించారు. పోలీస్ కేసులు అరెస్టులు తమ పోరాటాలను ఆపలేవని, తాము నిత్యం కంపెనీ మరియు కార్మికుల శ్రేయస్సుకి పాటుపడతామని నాయకులు పి. మాధవ నాయక్, జీవి కృష్ణారెడ్డి, వంగ వెంకట్, త్యాగరాజన్, మంద నరసింహారావు, ఏవి రామారావు, సోమిరెడ్డి, సంజీవ్ తదితరులు ఒక ప్రకటన విడుదల చేసారు.

## ప్రజాసేవకుడు ఇబ్రహీం మరణం

**బాధిత ప్రజలకు తీరని లోటు : ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం అర్బన్ జూన్ 06 (తెలంగాణ వాణి)

ఆపదలో, కష్టాల్లో ఉన్నవారికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ తాను స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించిన ఇబ్రహీం అకాల మృతి బాధాకరమని, బాధిత ప్రజలకు తీరని లోటని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణం, ఖిద్మతే ఇన్సానియల్ ట్రస్టు వ్యవస్థాపకుడు, బూడిదగడ్డ ఏరియాకు చెందిన కూసుమంచి గ్రామం వద్ద జరిగిని రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బూడిదగడ్డ బస్తీలో ఇబ్రహీం మృతదేహాన్ని సందర్శించిన కూనంనేని ఘననివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేద కుటుంబమైనప్పటికీ ఆపదలో ఉన్నవారికి తనవంతు సహకారాన్ని అందించాలనే సదుద్దేశంతో ట్రస్టును స్థాపించి ట్రస్టు సభ్యుల సహకారంతో అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించడని, కరోనా కష్టకాలంలో ఉపాధి కోల్పోయిన పేదలను ఆదుకున్నాడని, కరోనా బాదితుల ప్రాణాలు కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశాడన్నారు, తుఫాను, వరద భాదితులకు సహకారం అందించిందన్నారు. ట్రస్టు సేవలను మారు మూలపల్లెలకు సైతం విస్తరించి పేదలకు అండగా నిలిచాడని, అయన మహోన్నతమైన ఆశయాలను కొనసాగించేలా ట్రస్టు సభ్యులు కృషి చేయాలని సూచించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, అబిద్, అజీజ్, జమీల్, సిపిఐ నాయకులు బోయిన విజయ్ కుమార్, పల్నాటి ప్రశాంత్ తదితరులున్నారు.

## మోదీ పాలనలో భారత్ అభివృద్ధి

**భద్రాచలంలో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం**

**సంకల్పంతో సాకారం కార్యక్రమం**



భద్రాచలం జూన్ 06 (తెలంగాణ వాణి)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల సంకల్ప బద్ధ పాలనను పురస్కరించుకుని"సంకల్పంతో సాకారం" అనే నినాదంతో బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ గార్డెన్, భద్రాచలంలో ప్రత్యేక కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆసక్తికరమైన ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ "గత 11 ఏళ్ల మోదీ పాలన మన దేశాన్ని పూర్తిగా మార్చేసింది. ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన నాయకుడు, దేశ ప్రజల ఆశీర్వాదంతో ప్రపంచమే గుర్తించే నాయకుడిగా ఎదగడం ఎంతో ప్రేరణ కలిగించే విషయం. మోదీ పాలనలో వందే భారత్ ట్రెయిన్లు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, కాశ్మీర్ నుండి 370 అధికరణ రద్దు, అంతర్యుద్ధాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చిన ఆపరేషన్ గంగా, ఆపరేషన్ కవచం వంటి చర్యలు, ఇవన్నీ దేశ గౌరవాన్ని పెంచాయి. ఇప్పుడు భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ఇది చిన్న విషయం కాదు. ఇది మోదీ గారి నిబద్ధతకు నిదర్శనం. గ్లోబల్ వేదికలపై భారత్ గొంతెత్తుతోంది. జి20 సదస్సు న్యూఢిల్లీలో జరగడం వల్ల దేశ ప్రతిష్ట పెరిగింది. ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా దేశం అభివృద్ధి మార్గంలో సాగుతోంది. ప్రతి పేదవాడి ఇంట్లోకి ఉచిత రేషన్, ఉజ్వల గ్యాస్, పక్కా ఇల్లు, మంచి రోడ్లు, మెరుగైన వైద్యం %-% ఇవన్నీ మోదీ గారి సంకల్పానికి తార్కాణాలు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం చూపిన సాహసం దేశంలోని ప్రతి పౌరుడిలో గర్వభావనను నింపింది. ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం మోదీ ధైర్యవంతమైన నిర్ణయాల ఫలితం. ఉగ్రవాదంపై పోరులో భారత్ కొత్త ఒరవడిని ప్రదర్శించింది," అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ నెలాఖరు వరకు పార్టీపరంగా చేయవలసిన కార్యక్రమాలను కార్యాశాలలో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, భద్రాచలం మాజీ డివిజన్ కన్వీనర్ త్రినాథ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 16వ వార్డులోబడిబాట కార్యక్రమం

**ప్రారంభించిన మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్**

కొత్తగూడెం అర్బన్ జూన్ 06 (తెలంగాణ వాణి)

కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాల యందు శుక్రవారం మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క చిన్నారుల తల్లిదండ్రులు చదువు యొక్క గొప్పతనం పిల్లలకు తెలిసే విధంగా ముందుగా అంగన్వాడి స్కూల్ తర్వాత స్కూల్ కి విద్యను అభ్యసించే విధంగా పిల్లల తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ సాయి ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప గొప్ప చదువులు చదివి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ గుమ్మడల్లి కళ్యాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పుష్పలత, ప్రధానోపాధ్యాయులు ఎస్.కె కాసిం, భాష ఉపాధ్యాయులు వై శ్రావణి ఉమామహేశ్వరి హాలో అంగన్వాడి టీచర్స్ శివకుమారి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు

## కొండంత అండగా కొలిశెట్టి నరేష్

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రశంసలు**



ఎన్కూర్: జూన్ 06 ( తెలంగాణ వాణి ప్రతినిధి):

ఏనుకూరు మండలానికి చెంది సామాన్య కుటుంబంలోని జన్మించి, అనేక ప్రజల అండ దండాలు కలిగి వేల మంది గుండెల్లో కొండంత అండగా నేనున్నాను అంటూ ఆర్ఎంపి వైద్య సేవలో అనేకులకు ఉచిత వైద్యం, సామాన్య ప్రజలకు అన్నదానాలు, రక్తదానాలు, ఆర్థిక సహాయలు చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందిన వ్యక్తి కొలిశెట్టి నరేష్ దంపతులు. తన వృత్తి చిన్నదైనా నిరుపేదలకు మాత్రం అనునిత్యం సహాయ సహకారాలు చేస్తూ, ప్రతి గుండె చప్పుడు తానే ఉంటూ, చిన్నా పెద్ద, తేడా లేకుండా అనునిత్యం ప్రజల కోసమే తన జీవితాన్ని దారా పోసి ఉచిత సేవా కార్యక్రమాన్ని ఎవరూ చేయని విధంగా తానే ముందుండి చేస్తున్నాడని వైరా ప్రజల అదృష్టమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ,నరేష్ ను అభినందించారు. అలాగే ఈరోజు గేటు కారేపల్లి ,సింగరేణి మండలం ,పోలంపల్లి గ్రామానికి చెందిన లావుడ్య సురేష్ అనే, అంగవైకల్య వికలాంగుడికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఎలక్ట్రానికల్ వీల్ చైర్ ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డాక్టర్ నాగరాజు చేతులమీదుగా అందించడం జరిగింది. ఇటువంటి సేవా కార్యక్రమాలు చిన్న వయసులోనే ప్రారంభించి ప్రజల అండ దండాలను అనునిత్యం పొంది ముందుకు సాగుతున్న నరేష్ కూడా డాక్టర్ నాగరాజు అభినందించారు. తన వద్ద పనిచేసిన వ్యక్తి ఈరోజు అందరి అభిమానాన్ని స్వీకరిస్తున్నారు అంటూ అతనిని ,అతని కుటుంబాన్ని అభినందించారు. ఇలాగే తన సేవా కార్యక్రమం ముందు కొనసాగించాలని అనేక సేవలు అందించాలని కోరారు.

## భూ భారతి తోనే

## భూ సమస్యల శాశ్వత పరిష్కారం.





కోదాడ : జూన్ 06 ( తెలంగాణ వాణి ప్రతినిది)

కోదాడ మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఎమ్మార్వో వాజిద్ అలీ మాట్లాడుతూ. రైతుల తమ సమస్యల దరఖాస్తులను సదస్సులో అందజేయాలని. దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, మరియు రెవెన్యూ అధికారులు, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు


**మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి**



నల్గొండ / తిప్పర్తి / జూన్ 06, (తెలంగాణ వాణి ప్రతినిధి)

అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో అందిస్తామని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఇండ్లూరు, సర్వారం గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాఫీలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తో కలిసి అందజేశారు. అనంతరం లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి ముగ్గుపోసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగులవంచ విజయమ్మ లింగారావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం నరేష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పల్లె ఎల్లయ్య, మాజీ సర్పంచ్ జాకటి మోష, పేరం వెంకన్న, ఏపూరి సైదులు, ఏపూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యవర్గ సమావేశం



జూలూరుపాడు: జూన్ 06 ( తెలంగాణ వాణి ప్రతినిధి): ఈరోజు భారతీయ జనతా పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ గారి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బండారు నరేష్ బాబు గారు హాజరై వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ బలోపేతానికి చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు నరేంద్ర మోడీ గారి పదకొండ సంవత్సరాల పాల గురించి ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతు తెలిపారు కాంగ్రెస్ , టిఆర్ఎస్ అరాచక పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు భూక్యా శ్రీను ,నిమ్మటూరు రామారావు మరియు యు మోర్చా అధ్యక్షులు గుగులోతు రాంబాబు, గిరిజన మోర్చా అధ్యక్షులు భుక్య రవి , భూక్యా చరణ్ , గూగులోత్ బాబులాల్,భూక్యా రమేష్ ,కిషన్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు





## బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు

మొగుళ్ళపల్లి జూన్ 6(తెలంగాణ వాణి ప్రతినిధి)

మొగుళ్లపల్లి మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల ఎల్లారెడ్డి పల్లె పర్లపల్లి మరియు ఆయా గ్రామాల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు అనంతరం. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటి నీ సందర్శించి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులను మన ఊరు బడికి మీ చెల్లెల్ని పంపించాలట్టు తల్లిదండ్రులతో మరియు గ్రామస్తులు ప్రతిజ్ఞలు నిర్వహించారు ప్రైవేటు బడి వద్దు మన ఊరి పాఠశాల ముద్దు అంటూ ప్రవేట్ పాఠశాలలకు గీటుగా ఇంగ్లీష్ మీడియం తో 100% ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధిస్తున్నామంటూ కావున గ్రామస్తులు పిల్లలు తల్లిదండ్రు విషయాన్ని తెలుసుకుని మన ఊరి ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాలతి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

## "వంగర"లో "అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు"



భీమదేవరపల్లి:జూన్ 06 (తెలంగాణ వాణి)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం స్వర్గీయ మాజీ ప్రధాని స్వగ్రామం వంగరలో శుక్రవారం నుండి ఐదు రోజులపాటు నిర్వహించే శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహో త్సవ వేడుకలు శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా విగ్రహాలను యాగశాలకు తీసు కొచ్చారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గోపూజ,యాగశాల ప్రవేశం,మహా గణపతి,గౌరీ పూజ,పుణ్యాహవచనం,దీక్షా దారణం,రక్షాబంధ నం,యాగశాల ప్రవేశం,ద్వార తోరణ పూజ,అంకురార్పణం, అఖండ దీపారాధన, యోగిని,వాస్తు, క్షేత్రపాలక,నవగ్రహ,సర్వతో భద్ర, మండలాది దేవత ఆవాహనం నిర్వహించారు. సాయంత్రం జలాధివాసం,మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ మహోత్సవానికి స్థానిక భక్తులు, చుట్టుప్రక్కల గ్రామా ల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరైనారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడాలని,పాడిపంటలతో రైతులు,ప్రజలు అష్టైశ్వర్యాలు,ఆయు రారోగ్యాలతో సంతోషంగా ఉండాల ని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన చేయడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు వచ్చే మంగళవారం రోజున ఎల్లమ్మ బోనాలతో ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు గణేష్ శర్మ,అనుముల ప్రవీణ్ శర్మ,రాకేష్ శర్మ,అనుముల వేణుగోపాల శర్మ, భానుమూర్తి శర్మ, రవీందర్ శర్మ, రామాచారి శర్మ,గిరిశంకర్ శర్మ,ప్రదీప్ శర్మ, నరసయ్య శర్మ, కిరీటి శర్మ,శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవ కమిటీ అధ్యక్షులు నల్లగోని రాజు,ఉపాధ్య క్షులు ఒల్లాల రమేష్,గౌరవ అధ్యక్షులు నల్లగోని ప్రభాకర్, ఒల్లాల తిరుపతి,ప్రధాన కార్యదర్శి నల్లగోని కృష్ణంరాజు,కార్యదర్శులు ఒల్లాల పరుశురాములు,నల్లగోని రమేష్, కార్యవర్గ సభ్యులు ఈర గోని మల్లయ్య,ఒల్లాల రాజేష్, ఒల్లాల తిరుపతి,ఒల్లాల రాజమౌళి, నల్లగోని ఎల్లయ్య,నల్లగోని లక్ష్మీ నారాయణ,నల్లగోని రఘుపతి,సట్ల శ్రీను,శ్రీపతి రమేష్,గుర్రపు తిరు పతి,నల్లగోని కనకయ్య,గడ్డం సంతోష్,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రైతుల ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమం



జగిత్యాల /బుగ్గారం:జూన్ 6 (తెలంగాణ వాణి విలేకరి )

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులా పురం గ్రామంలో రైతు ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రానున్న వానాకాలం సాగుకు సంబంధించిన వ్యవసాయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి డా. ఎన్. బలరాం, శాస్త్రవేత్త (తెగుళ్ళ విభాగం), వారు మాట్లాడుతూ యూరియా ను మోతాదుకు మించి వాడకూడదు అని, సేంద్రీయ మరియు జీవన ఎరువులు వాడడం అవలంభించాలని, పంట మార్పిడి, సమగ్ర ఎరువుల యాజమాన్యం, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల రసీదులను భద్రపరుచుకోవాలని, వివరించారు. బి. శ్రీలక్ష్మి, శాస్త్రవేత్త, కూడ వ్యవసాయ వాతావరణ విభాగం గురించి మాట్లాడుతూ 2025 లో నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో మే 26 వ తేదీన ప్రవేశించి, మే 28 వ తేది వరకు పూర్తిగా విస్తరించాయని తెలిపారు. ఈసారి చెట్లు భూగర్భ జలాల నిల్వ మరియు నీటి వనరులను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి, కాబట్టి చెట్లను నాటండి, చెట్లు మనకు చాలా విలువైన వనరులు, వాటిని రక్షించడం మనందరి బాధ్యత అని కోరారు. ఈ కార్యక్రమంలో జి. ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రైతులకు వారి సమస్యలను తెలిపే అవకాశం దొరికినందున, రైతులు ఎల్లప్పటికీ శాస్త్రవేత్తలతో సమన్వయం పరుచుకొని వారి సలహాలు సూచనలు పాటిస్తూ వ్యవసాయ సాగులో అధిక దిగుబడులు పొందమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎన్. బలరాం, బి. శ్రీలక్ష్మి, జి. ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గోపులాపురం వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, 9 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## మట్టి పోషకాలకనుగుణంగా పంటలు వేసుకోవాలి

**పొలాస వ్యవసాయ శాస్త్రవేత్తలు రవి, స్వాతి**



జగిత్యాల /బుగ్గారం: జూన్ 6 (తెలంగాణ వాణి విలేఖరి )

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామ రైతులు పొలాస వ్యవసాయ కేంద్ర శాస్త్రవేత్తల సూచనలా మేరకు వెళ్లడంతో మట్టి పోషకాలకు అనుగుణంగా పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని పొలాస వ్యవసాయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు రైతులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శుక్రవారం బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాస వ్యవసాయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షలు నిర్వహించడం, పంటల సస్యరక్షణ ఏ విధంగా చేపట్టాలి ,చీడపీడ నివారణ కొరకు అధిక రసాయనాలను వాడవద్దన్నారు. ఇష్టం వచ్చినట్లు రసాయనాలను పంటలలో పిచికారి చేయొద్దని వారు రైతులకు అవగాహనా కల్పించారు. శాస్త్రవెత్తలు సూచించిన విధంగా రైతులు నడుచుకోవాలని, మట్టి నమూనాల ప్రకారం ఏ ఏ పంటలు వేయాలో తెలుసుకుని వేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బుగ్గారం మండల వ్యవసాయ అధికారిణి అక్షిత రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ నవీద్ , చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్ కుమార్ , కారోబార్ రాజశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్, చిన్నాపూర్ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



బక్రీద్ పండుగ ముస్లింలకు ఎంతో ప్రత్యేకమైంది. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ పవిత్రమైన పండుగల్లో ఒకటి. ఈ బక్రీద్ పండుగనే 'ఈద్ అల్-అధా' అని కూడా పిలుస్తారు. రంజాన్ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్‌లో ముఖ్యమైన నెలల్లో ఈ నెల ఒకటి. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు చేయవలసి ఉంటుంది. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరతారు. హజ్ యాత్ర కోసం అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్‌లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి నమాజ్ చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా అంటారు. హజ్ తీర్థయాత్రకు వెళ్ళినవారు మక్కా నుండి మదీనాను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్ను బలి ఇవ్వడానికి సిద్ధమౌతాడు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఈదుల్ జుహా అనేది మనిషి యొక్క త్యాగ నిరతిని చాటిచెప్పే పండుగ. ఈ పండుగనే బక్రీద్ అంటారు. ప్రవక్త ఇబ్రహీం తన కొడుకైన ఇస్మాయిల్‌ను కత్తితో మెడను కోస్తున్నట్టు ఒక రోజు కల వస్తే .. ఆ అల్లాహ్ తన కొడుకునే కోరుతున్నాడేమోనని భావించి.. తన కొడుకును బలి ఇవ్వడానికి సిద్దపడతాడు. ఇబ్రహీం త్యాగాన్ని మెచ్చిన అల్లాహ్ ప్రాణ త్యాగం వద్దని ఏదైనా జీవిని బలి ఇవ్వాలని కోరతాడు. ఇబ్రహీం భక్తికి, త్యాగానికి గుర్తుగా ఆయనను సత్కరించేందుకే ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. ఖుర్బాని అంటే పేదలకు మాంసాన్ని దానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలు ఉన్నాయి. ఖుర్బాని అంటే సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగం అని కూడా అర్థం. అంటే దైవ సాన్నిధ్యాన్ని పొందడం. దైవానికి సమర్పించడం. దైవం కోసం త్యాగం చేయడం అని భావం. అంతే కాదు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడడని ఇదే ఖుర్బాని పరమార్థమని ముస్లిం పెద్దలు కొందరు అంటారు. మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదల ప్రజలకు, రెండో భాగం తమ బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం మాంసాన్ని పంచి పెడుతారు. ఆకలి అనేది అందరి సమానమైనది కాబట్టి ఈ పండగకు నిరుపేద కుటుంబాలకు శక్త్యనుసారంగా దానధర్మాలు చేస్తూ కొంత మందికైన ఆకలి తీర్చగాలిగాం అని సంతృప్తి చెందుతారు. ధర్మం అంటే దానగుణం ముడిపడి ఉన్నదే. మతం ఏదైనా మానవత్వం చాలా గొప్పది...

## బెంగళూరు తొక్కిసలాట ఘటన..

**ఆర్‌సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్..**

ఆర్సీబీ విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరులో జరిగిన తొక్కిసలాట తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. 11 మంది మరణానికి కారణమైన ఈ తొక్కిసలాటపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయిఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న కర్ణాటక ప్రభుత్వం ఆర్సీబీ మేనేజ్మెంట్ పై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో శుక్రవారం ( జూన్ 6 ) కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో %=జదీ% మేనేజ్మెంట్ నుండి నిఖిల్ సోసాలే, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ %ణచీూ% నుండి సునీల్ మాథ్యూలను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు పోలీసులు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని సీఎం సిద్దరామయ్య ఆదేశించిన క్రమంలో %=జదీ, ణచీూ%, సహా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (%ఖూజూ%)పై కేసు నమోదు చేశారు. %ఖూజూ% అధికారులు ప్రస్తుతం పరారీలో ఉన్నారని తెలిపారు పోలీసులు. ఈ ఘటనకు బాధ్యులుగా భవిస్తూ గురువారం ( జూన్ 5 ) బెంగళూరు సిటీ పోలీసు కమిషనర్ బి దయానందతో పాటు పలువురు సీనియర్ అధికారులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు సీఎం సిద్దరామయ్య. కాగా.. కర్ణాటక హైకోర్టు ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించి, జూన్ 10 నాటికి స్థితి నివేదికను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 18 ఏండ్ల తర్వాత ఆర్సీబీ జట్టు మంగళవారం రాత్రి ఐపీఎల్ విజేతగా నిలిచింది. దీంతో ప్లేయర్లందరికీ బుధవారం చిన్న స్వామి స్టేడియంలో కర్నాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్?సీఏ) సన్మానం ఏర్పాటు చేసింది. దీన్ని చూసేందుకు లక్షల మంది స్టేడియం వద్దకు తరలి వచ్చారు. సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. సెక్యూరిటీ గార్డులు స్టేడియం గేట్ నంబర్ 3కు తాళాలు వేయడంతో అభిమానులంతా కలిసి వాటిని బద్దలు కొట్టారు. గేటుపై ఉన్నవాళ్లంతా ఒకరిపై ఒకరు కిందపడిపోయారు. దీంతో ప్రాణాలు కాపాడుకునేందుకు అందరూ పరుగులు పెట్టారు. ఫలితంగా తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో పలువురి హెల్త్ కండీషన్ సీరియస్?గా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. కర్నాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. బౌరింగ్ హాస్పిటల్?కు వెళ్లి బాధితులను పరామర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JERIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com